


# సూర్య ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం
www.suryaa.com
గురువారం 17-7-2025 పేజీలు: 20

## వైసీపీ కార్పొరేటర్లకు
# గట్టిగా షాక్.!



7వ పేజీలో

- కూటమి పక్షంలో చేరిన వైసీపీ కార్పొరేటర్లకు నోటీసులు జారీ
- వారం రోజులలో వివరణ ఇవ్వాలని ఆదేశం
- సరైన వివరణ ఇవ్వకపోతే కార్పొరేటర్‌లపై చర్యలు ?
- పార్టీ ఫిరాయించిన వైసిపి కార్పొరేటర్ల పై హైకోర్టులో కేసు
- స్పందించిన కోర్టు.!!. ఎన్నికల అధికారి నోటీసులు జారీ
- కార్పొరేటర్‌పై అనర్హత వేటు వేయాలని ఆ పార్టీ నేత తైనాల విజయ్ కుమార్ డిమాండ్
- సందిగ్ధంలో వైసీపీ కార్పొరేటర్లు
- సమాలోచనలలో కూటమి పక్ష నేతలు

## ఉద్యోగాల పేరిట
# మానవ అక్రమ రవాణా




2వ పేజీలో

- లైసెన్స్ లేని ఏజెన్సీల అరాచకాలు
- విశాఖ నుంచి పలువురు నిరుద్యోగులను విదేశాలకు పంపించిన ఏజెన్సీలు
- చైనా నిర్వహిస్తున్న సైబర్ స్కామ్‌లలో బలవంతంగా విధులు
- ఇటీవలే ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు
- తాజాగా మానవ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్
- నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

# జగన్ రెడ్డిది నీచ చరిత్ర
## హోంమంత్రి అనిత



**పాయకరావుపేట/అనకాపల్లి, జూలై 16, మేజర్ న్యూస్:** జగన్‌పై హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రప్పా రప్పా అని వైసీపీ నేతలు అనడాన్ని జగన్ సమర్థిస్తున్నారని ఫైరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించిన హెూం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని, వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టాయని.. కానీ జగన్ కు ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. ప్రసన్నకుమార్ రెడ్డి.. జగన్ దగ్గరే నేర్చుకున్నారని చురకలు అంటించారు. రక్తం పంచుకుని (తరువాయి 2వ పేజీలో)

## ఆక్రమణల క్రమబద్ధీకరణపై
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి
## కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, జూలై 16, మేజర్ న్యూస్:** అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. సచివాలయాల వారీగా జాబితాలను ప్రచురించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో (తరువాయి 2వ పేజీలో)

## నేటి నుండి ఎస్సీ కమిషన్ సభ్యుడు
## రామచందర్ పర్యటన



**విశాఖపట్టణం, జూలై 16, మేజర్ న్యూస్:** ఈనెల 17,18 తేదీలలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా ఆయన 17వ తేదీ ఉదయం హెచ్‌పీసీఎల్ అతిథి గృహం నుండి బయలు దేరి 11 గంటలకు మిందిలోని బీహెచ్ఎల్ ప్లాంటును సందర్శించి, అక్కడ ఉన్నతాధికారులతో సమావేశ మవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు జిల్లా అధికారులతో సమావేశమై వివిధ (తరువాయి 2వ పేజీలో)

## తప్పుడు సర్వే నెంబర్లతో
# అక్రమ నిర్మాణం


- అధిక మొత్తంలో యూనిట్లు రోడ్ వైండింగ్ ఆక్రమణ
- ప్లాన్ విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణంపై నోరు తెరవని ఎసిపి,టిపిఓ
- ముడుపుకు అలవాటుపడ్డ ప్లానింగ్ అధికారులు



**గోపాలపట్నం, జూలై 16, మేజర్ న్యూస్:** జీవీఎంసీ,జోన్8,92వార్డ్, ఇందిరానగర్ సచివాలయం సంఖ్య 479లో ప్లానింగ్ అధికారులు నిర్వాకం 1086/4146/బి/జెడ్8/జిఓఎన్/2024 3500 ఫీజు మాత్రమే చెల్లించి ఫ్లోర్ కి రెండు యూనిట్లు చొప్పున నిర్మాణం కొనసాగిస్తున్నారు ఈ నిర్మాణం పూర్తిగా రెవిన్యూ రికార్డులు 1ఏ సర్వే నెంబర్లు ఉంటుండగా 1ఏ సర్వే నెంబర్ 1/4పి మార్చి సర్వేరు జి మురళీకృష్ణ చేతి వాటాన్ని చూపించారు ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు, జీవీఎంసీ సర్వేరు దగ్గరుండి అప్రూవల్ ఇచ్చారని స్థానికల అభియోగం టౌన్ ప్లానింగ్ సర్వేరు నిద్రపోతున్నారా బేషరతుగా ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా ధ్రువకరిస్తూ ఆమోద పత్రాలను అందజేయడంలో ఏమాత్రం జంకు లేకుండా నియమ నిబంధనకు చట్టాలకు జీవోలకు వ్యతిరేకంగా సర్వే రిపోర్టులు (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## అక్రమ నిర్మాణం



ఇచ్చేస్తున్నారు జీవీఎంసీ,రెవిన్యూ సర్వేర్లు,92వ వార్డ్ ఇంద్రనగర్ లో జరుగుతున్న నిర్మాణం వ్యక్తిగత నివాసయోగ్యమైన అనుమతులు స్టిల్టు జి ప్లస్ టు ఫ్లోర్ కి ఒక యూనిట్ అనుముతుల పొంది ఫ్లోర్ కి రెండు యూనిట్లు నిర్మాణం కొనసాగిస్తున్నారు ఈ నిర్మాణం పూర్తిగా సర్వే నెంబర్లు మార్పు,తీసుకున్న ప్లాన్కు విరుద్ధంగా కొనసాగుతుంది ఈ నిర్మాణంపై జోన్8 టౌన్ ప్లానింగ్ ఏసిపి,టిపిఓ,టిపిబిఓ,ప్లానింగ్ సెక్రటరీ పూర్తి సహాయ సహకారాలు బిల్డర్కి అందిస్తున్నారని స్థానికులు అంటున్నారు గతంలో ఈ నిర్మాణం పై చర్యలు తీసుకున్న టిపిఓ గోపన్న ఇప్పుడు ఈ నిర్మాణం కొనసాగించే దిశగా అడుగులు వేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు నియమ నిబంధనలకు విరుద్ధంగా సామాన్య ప్రజలను మోసం చేసే దిశగా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రభుత్వానికి చెల్లించవలసిన రుసుమును చెల్లించకుండా తీసుకున్న ప్లానకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని నిర్మిస్తున్న నిర్మాణంపై సహకరిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ని స్థానికులు కోరుతున్నారు. కథనం కొనసాగింపు ఉంది.

## జగన్ రెడ్డిది నీచ చరిత్ర

పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామాడికాయ తొక్కించారని చురకలు అంటించారు. జగన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెూం మంత్రి అనిత అన్నారు.

## ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు. కోర్టు కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని, కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామచందర్ పర్యటన

అంశాలపై సమీక్షిస్తారు. రాత్రికి హెచ్‌పీసీఎల్ అతిథి గృహంలో బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10.30 గంట లకు హెచ్పీసీఎల్ రిఫైనరీ ప్లాంటును సందర్శించి అక్కడి సీనియర్ అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, సీపీ ,జిల్లా అధికారులతో సమీక్షిస్తారు. 18వ తేదీ హెచ్‌పీసీఎల్ అతిథి గృహం లో రాత్రి బస చేస్తారు. 19వ తేదీ సాయంత్రం ఆయన విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారు.

# ఉద్యోగాల పేరిట మానవ అక్రమ రవాణా




(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి, మాయ మాటలతో వారిని నమ్మించి విదేశాలకు పంపిస్తున్న ముఠాను అరెస్టు చేయడం జరిగిందని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. బుధవారం పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిపి మాట్లాడుతూ కాంబోడియా,మయన్మార్, థాయిలాండ్,లావోస్ లాంటి సౌత్ ఈస్ట్ ఆసియా దేశాలకు మానవ రవాణా చేస్తున్న ముఠాలపై, సైబర్ నేరాల కేంద్రాలపై - ఉక్కుపాదం మోపినట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాల కోసం అక్రమ మానవ రవాణా చేస్తున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. తక్కువ చదివినా చాలు,లక్షల్లో జీతం,ఏసీ రూముల్లో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ ఆశ చూపి, ఆకర్షణీయమైన ప్రకటనలతో యువతను మోసం చేసి, ముఠాలు ఉచ్చులో పడేస్తున్నాయని అన్నారు. నిరుద్యోగ యువకులను నమ్మిస్తూ వారితో సైబర్ నేరాలను చేయించడానికి కంబోడియా,మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీలకి తరలిస్తున్న ఏజెంట్లను, అక్కడ పనిచేసి తిరిగి మళ్ళీ అదే నేరాలు చేయట కొరకు వెళ్ళటానికి ప్రయత్నం చేస్తున్న వారిని, 9 కేసులలో 22 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. ఆయా ముఠా చేతుల్లో మోసపోయిన 85 మంది అమాయకుల్ని స్వదేశానికి రప్పించి రక్షించటం, కూడా జరిగిందని కూడా వెల్లడించారు. ఈనెల 14న కంబోడియా సంబంధించిన దేశాలకు నలుగురు యువతి యువకులను డేటా ఎంట్రీ జాబు అని చెప్పి పంపించడానికి ప్రయత్నించిన గాజువాకకి చెందిన ఏజెంట్ అయిన సురేష్, ఆదిలక్ష్మి అలియాస్ అనుని విశాఖపట్నం ఎయిర్ పోర్టు వద్ద అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. అలాగే అమాయకులను రక్షించడమే కాకుండా చైనా సంబంధిత నేరాల్ని అంటుకట్ట వేయగలిగామని తెలిపారు. సురేష్ ఇంతకు ముందే కంబోడియా వెళ్లి అక్కడ చైనా స్కామ్ కంపెనీలో పనిచేసాడని, అలాగే అక్కడ విజయ్ కుమార్ అలియాస్ సన్నీ అనే వ్యక్తితో పరిచయం పెంచుకొని ఇటివల ఇండియాకి వచ్చి సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో కంబోడియాలో ఉన్నవారికి ఏజెంట్ గా మారి నిరుద్యోగ యువతని మాయమాటలు చెప్పి ఆదిలక్ష్మి సాయంతో విజయ్ కుమార్ అలియాస్ సన్నీ సూచనల తో కంబోడియా కి పంపిస్తున్నాడని పేర్కొన్నారు. ఇప్పుడు వరకు ఒక 12 మందిని పంపించినట్టు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్,50వేల రూపాయలు నగదు, 2000 డాలర్లు రూ. 1,80,000,20 సిమ్ కార్డ్స్ స్వాధీనపరుచుకోవడం జరిగిందన్నారు. కంబోడియా దేశంలోని చైనా స్కాం కంపెనీలకు ప్రధాన ఏజెంట్ గా విజయకుమార్ అలియాస్ సన్నీ ఉన్నాడని, అతను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి తెలుగు వారిని టార్గెట్ చేసి నిరుద్యోగ యువతను ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాయమాటలు చెప్పి ఇక్కడ తనకు అనుకూలంగా పనిచేసే ఏజెంట్ల ద్వారా కంబోడియా రప్పిస్తున్నారని విచారణలో తేలిందన్నారు. అక్కడికి వెళ్లిన యువతకు చైనీస్ వ్యక్తులు కంపెనీల యజమానులు గా ఉంటారని,వారు భారతీయులకు ట్రైనింగ్ ఇస్తారని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లో ఫేక్ ప్రొఫైల్స్ ఎలా క్రియేట్ చేయాలో నేర్పుతారని, పబ్లిక్ లో ఉన్న ప్రొఫైల్ ఐడిలు, ఫోటోలు, వీడియోలను సేకరించి, ఒక అందమైన మహిళ ఫోటోతో ప్రొఫైల్‌లు క్రియేట్ చేస్తారని చెప్పారు. ఫేక్ ప్రొఫైల్ సృష్టించిన తర్వాత ప్రతి ఒక్కరు ప్రాముఖ్యత గల వ్యక్తులు, వృద్ధుల దగ్గరకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి స్నేహం చేయడానికి ప్రయత్నిస్తారని, ఫ్రెండ్ రిక్వెస్ట్ అంగీకరించిన తర్వాత వారితో చాట్ చేస్తూ, ప్రేమలో పడినట్లు నటిస్తూ,చూసుకుంటున్నట్లు,కేర్ చేస్తున్నట్లు చూపిస్తారని అన్నారు. తర్వాత స్టాక్ మార్కెట్, క్రిప్టో కరెన్సీ, గోల్డ్ కాయిన్లలో ఇన్వెస్ట్ చేయమని వంచిస్తారని వెల్లడించారు. టాస్క్ గేమ్, డిజిటల్ అరెస్ట్ (ఫెడెక్స్/ట్రై కాల్స్), హనీ ట్రాప్, ఫిషింగ్ లింక్స్ వారు చేసే ఇతర మోసాలని తెలియజేశారు. వీటిలో మధ్య వయసు, వృద్ధులను ల, రిటైర్డ్ వ్యక్తులను లక్ష్యంగా ఎంచుకుంటారని, ఎందుకంటే వీరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ద్వారా ఎక్కువ డబ్బు ఉంటుందని, మోసమని తెలిసిన తర్వాత వీరు త్వరగా పోలీసుల దగ్గరకు వెళ్ళరని గ్రహించి వీరిని టార్గెట్ చేస్తారని చెప్పారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట కంబోడియా, మయన్మార్ దేశాలకు వెళ్లి అక్కడ చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీల వలలో చిక్కిన 85 మంది అమాయక యువతను ఇప్పటికే విశాఖపట్నం సిటీకు సురక్షితంగా రప్పించడం సాధ్యమైందన్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం మయన్మార్, కంబోడియా దేశాల్లో విసిటింగ్ వీసాలపై వెళ్ళిన వారి సంఖ్య ఉత్తరాంధ్ర నుంచి దాదాపు 500 మంది ఉన్నారని,వీరిలో కొంతమంది అమాయకంగా మోసపోయిన బాధితులుగా ఉన్నప్పటికీ, మరికొంతమంది నేర కార్యకలాపాల్లో ఉద్దేశపూర్వకంగా సైబర్ నేరాలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వాళ్ళే అక్కడ ఏజెంట్స్ కింద మారి ఇండియా నుంచి నిరుదోగ్య యువతను సైబర్ నేరాలు కోసం తీసుకెళ్తున్నట్లు సమాచారం అని తెలిపారు. ప్రజలు అనధికారిక రిక్రూట్మెంట్ ఏజెంట్లు కన్సల్టెన్సీల వలలో పడి మోసపోవద్దని హెచ్చరించారు.

అనధికారిక ఏజెంట్లను నమ్మొద్దన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉన్న రిక్రూట్మెంట్ ఏజెంట్లు కన్సల్టెన్సీలను మాత్రమే సంప్రదించాలని చెప్పారు. ప్రభుత్వ వెబ్ సైట్ లో యాక్టీవ్ గా,రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న రిక్రూట్మెంట్ ఏజెంట్లు కన్సల్టెన్సీ ల లిస్ట్ ను పరిశీలించి,సంప్రదించాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం ఎవరైనా అధిక మొత్తాలు అడిగితే,వెంటనే అనుమానం వస్తే విశాఖపట్నం సిపి ప్రత్యేక నంబర్ 7995095799 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఏదైనా మోసానికి గురైతే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## బలిజిపేట వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



**బలిజిపేట జూలై 16 మేజర్ న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం విస్తృత స్థాయి సమావేశం పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా అరకు ఎంపీ శ్రీమతి గుమ్మా తనుజరాణి , రాష్ట్ర వైసిపి కార్యదర్శి మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొనగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ - చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ మండల స్థాయి కార్యక్రమాన్ని వందలాదిమంది పార్టీ శ్రేణులు సమక్షంలో క్యూ అర్ కోడ్ ను ప్రదర్శించి ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ మండల విస్తృత స్థాయి సమావేశంలో క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేయడం జరిగినది, ఈ డాక్యుమెంట్లో చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన బాండ్లు గురించి, గత జగనన్న ప్రభుత్వం నాటి పథకాలు ఎలా ఎగర గొడుతున్నారు, అలాగే చంద్రబాబు మోసాల వల్ల ప్రజలకు కలిగిన నష్టం ఎంత అన్నది గ్రామాలలో ప్రజలు అందరికీ వివరించాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ గారి ఆదేశాల మేరకు చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ అనే కార్యక్రమం ద్వారా గత ఏడాది కాలంగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను తెలియజేయడమే కాకుండా ఇస్తామన్నా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ఎలా ప్రజలను మోసం చేస్తున్నారు అన్న విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా మండలం వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్ అన్న ఆదేశాల మేరకు ఇటీవల ఈ సమావేశం నియోజకవర్గ స్థాయిలో ఘనంగా ప్రారంభము చేసుకోవడం జరిగింది అని నేడు మూడో దశ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త జోగారావు సారథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ చేపట్టడం అందులో మీరంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయం అని తెలిపారు. అదేవిధంగా నాలుగో దశ గ్రామ, వార్డు స్థాయిలో కార్యక్రమం నిర్వహణను సమన్వయం చేసుకునేందుకు మండల పట్టణ స్థాయిలో రెండు కమిటీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రత్యేక కమిటీలు ప్రతిరోజూ కార్యక్రమం జరుగుతున్న గ్రామాన్ని, వర్డుని సందర్శించి, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షుడు సహా ఇతర కార్యకర్తలు, కమిటీ మెంబర్లు సమక్షంలో పై విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అన్నారు. అలాగే నాడు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన బాండ్లను చూపించడంతో పాటు, ఎంత నష్టం కలిగిందీ అన్న విషయం వాళ్ళకి స్పష్టంగా తెలిపి చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాన్ని తెలుసుకుని ప్రజలే కూటమి నాయకుల్ని ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, జడ్పిటిసి అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తప్పిట ప్రసాద్, జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షులు పోరాన శ్రీరామ్ చంద్ర నాయుడు, ఎక్స్ జడ్పిటిసి పాలూరి నారాయణరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ప్రతినిదులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల హెూదాలలో గల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సాగునీటి కాలువలకు శ్రమదానం



**దేవరాపల్లి, జులై 16, మేజర్‌న్యూస్:** రైవాడ కుడి కాలువ కర్షకులంతా బుధవారం దండుగా కదిలారు సాగునీటి కష్టాలను శ్రమదానంతో అధిగమించడానికి వారంతా కత్తులు, కొడవళ్లు చేతబట్టారు. ఈ కాలువ కింద భూములు కలిగిన బోయిలకింతాడ, కలిగొట్ల, తిమిరాం రైతులు శ్రమదాన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనుల్ని రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలకుల నిర్లక్ష్యం వల్ల సాగునీటి రంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో సాగునీటి ఇబ్బందులు తొలగించడానికి తగిన చర్యలు చేపట్టామన్నారు. ఈ కాలువ కింద మూడు గ్రామాలకు చెందిన 4 వేల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. 6 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ కాలువలో తుప్పలు, డొంకలు తొలగించడానికి రైతుంతా 3 రోజులు కష్టపడితే తప్ప ఓ రూపుకి రాదన్నారు. శ్రమదానం పూర్తయిన తరువాత కాలువలో పూడిక ఎక్కువగా ఉంటే దానిని తొలగించి, సాగునీటికి ఇబ్బంది లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల బ్రాంచి ఛానల్ అధ్యక్షుడు సిమ్మినాయుడు, తెదేపా మండల కార్యదర్శి దొగ్గ దేముడునాయుడు, పాల సంఘ అధ్యక్షుడు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు, పరిశ్రమలకు, ఎస్ హెచ్ జి గ్రూప్‌లకు త్వరతగతిన రుణాలు మంజూరు చెయ్యాలి

### - యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
### : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 16, మేజర్‌న్యూస్:** కౌలు రైతులకు, పరిశ్రమలకు, మారియు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు మరియు స్వయం సహాయక బృందలకు త్వరతగతిన రుణాలు మంజూరు చేసి లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని , యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డి.సి.సి.) మరియు బ్యాంకు రుణాలపై జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి) 4 వ త్రైమాసిక జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని తెలిపారు. బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని జిల్లా కలెక్టరు బ్యాంకు అధికారులను ఆదేశించారు ఈ రంగంలో వచ్చే సంవత్సరానికి 17 శాతం వృద్ధి రావాలని అందుకు అనుగుణంగా యూనిట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నిరర్థకఖాతాలలో గల డబ్బులను సంబంధికులను గుర్తించి అందజేయాలని తెలిపారు. సదరు ఖాతాదారులను గుర్తించుటకు డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను మరియు స్వయం సహాయక బృందలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు కూడా వ్యవసాయ రుణాలు అందించాలని, ఇ క్రాప్ ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో ఈ సమావేశంల యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జితేంద్ర కుమార్, ఆర్.బి.ఐ ఎల్.డి.ఒ. రాజేష్ కుమార్ కుంద్, నాబార్డ్ డీడీఎం సమంత్ కుమార్, డైరెక్టర్ ఎస్బిఐ బి.విజయకుమార్, డిఆర్డిఎ, మెప్మా పథక సంచాలకులు కె.శచీదేవి, సరోజినీ, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా పశుసంవర్ధకశాఖా అధికారి డా.బి.రామమోహన రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.ఎ. రహీమ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్, జిల్లా మత్సశాఖ అధికారి విజయ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్ నియామకం పట్ల హర్షం

### : స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, జులై 16, మేజర్‌న్యూస్:** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని నియమించిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు హర్షపూర్వకంగా స్వాగతించారు. బుధవారం నాడు విజయనగరం లో గవర్నర్ అశోక్ గజపతి రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ"పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని గోవా గవర్నర్‌గా నియమించిన శుభవార్తతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొంది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. 1983 నుంచి ఆయనతో రాజకీయ జీవితంలో కలిసి పనిచేశాం అని. నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండే అశోక్ గారు మాకు మార్గదర్శకులుగా, సలహాదారులుగా ముందుండి నడిపించారు.

అంతేకాకుండా ఇవాళ్టి పరిస్థితుల్లో అన్ని పార్టీల నాయకులు అశోక్ గారిని గౌరవించడం ఆయన న్యాయబద్ధతకు, నిజాయితీకి, క్రమశిక్షణకు ప్రతిరూపంగా నిలుస్తుంది," అని అన్నారు.

అటువంటి మహనీయుడికి గోవా గవర్నర్ పదవిని కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గత ఐదేళ్లుగా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ ఆయనకు అండగా నిలిచిన విజయనగరం జిల్లావాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

# సూపర్ సిక్స్ పథకాలు వైఫల్యం

### - అనకాపల్లి వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్



**కశింకోట, జూలై 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు విఫలమయ్యాయని నియోజవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శించారు. మండలంలోని తాళ్లపాలెం గ్రామం అరబిందో ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వై.ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటిమి ప్రభుత్వం సంవత్సరకాల పాలనలోనే రాష్ట్రంలో వారి పాలనా తీరుపై సర్వత్ర వ్యతిరేకత వ్యాపించిందాన్నారు. అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందటం లేదని విమర్శించారు. గ్రామాల్లో కమిటీలు వేయడం జరుగుతుందాన్నారు,పింఛన్ అర్హత వున్నా ఇవ్వలేదాన్ని పలువురు అంటున్నారు. ప్రతి కార్యకర్తకు న్యాయము చేయడం జరుగుతుందాన్నారు. ప్రభుత్వ తీరు అవినీతి మయం అయ్యింది,రాష్ట్రం రోజు రోజుకు అప్పుల్లో కూరుకుపోతుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం అవినీతి రాష్ట్రంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా,ఎం.పి.పి కలగా లక్ష్మి గున్నయ్యనాయడు, వైస్ ఎం.పీ.పి లు పెంట కోట జ్యోతి శ్రీను,నమ్మి మీణా గణేష్, గొల్లవిల్లి శ్రీను,కరక సోము నాయడు,ఎం.పీ.టీ.సీ లగిశెట్టి భవాని గణేష్,వై.ఎస్.ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తగరంపూడి నూకరత్నం, మండల యువజన విభాగం అధ్యక్షులు నీటిపల్లి దివాకర్ ,చిన్ని వల్లభనారాయణరావు, ఇందల ముసిలినాయడు, వియ్యపు బూలోకనాయడు, సర్పంచ్ లు, ఎం.పి.టి.సిలు,వై.ఎస్.ఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో టీడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు అప్పగింత




**నెల్లిమర్ల, జూలై 15, మేజర్ న్యూస్:** త్వరలో లబ్ధిదారులకు టీడ్కో ఇళ్ళు అప్పగిస్తామని ఏపీ టిడ్ కో సంస్థ చైర్మన్ వేములపాటి అశోక్ కుమార్ చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలో నిర్మాణం చేపట్టిన ఇళ్లను బుధవారం ఎమ్మెల్యే లోకం మాధవితో కలిసి పరిశీలించారు. టిడ్ కో ఇళ్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడ్ కో హౌసింగ్ ప్రాజెక్టుల ప్రగతి, నిర్మాణ నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పన, పంపిణీ అంశాలపై చర్చించారు. అలాగే అధికారులు ప్రజలకు ఇళ్ళు అందించడంలో ఎదురవుతున్న సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన పరిష్కారాలు వంటి అంశాలను వివరంగా చర్చించారు. చైర్మెన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ టిడ్ కో ఇళ్ళ నిర్మాణాలన్నది ఓ ప్రాజెక్టు కాదని, ఇది రాష్ట్రంలో సొంత గూడులేనివారి జీవితాలను మార్చే కీలక దశ అని పేర్కొన్నారు. ప్రాజెక్టులో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పించి త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల వాసుల సొంతింటి కలను సాకారం చేయడమే తన ప్రధాన బాధ్యత అన్నారు. టిడ్ కో ఇళ్ళు నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇళ్ళను త్వరితగతిన పంపిణీ చేయడానికి అధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్ జనా సంధ్యా రాణి, నాయకులు జనా ప్రసాద్, అప్పికొండ రవికుమార్, ఎంఎం నాయుడు, కరిమజ్జి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలు పారదర్శకంగా పాలనను అందించాలి



**పూసపాటిరేగ, జూలై 16, మేజర్ న్యూస్:** రెవెన్యూ గ్రామాల్లో రైతులకు నాణ్యమైన సేవలను అందించే విధంగా వీఆర్వోలు బాధ్యతాయుతంగా పనిచేయాలని తాసిల్దార్ ఎన్ వి రమణ వీఆర్వోలుకు దిశా నిర్దేశం చేశారు. తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించాక వీఆర్వోల సమావేశాన్ని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జరాయితి భూముల్లో ఎటువంటి తగాదాలు లేకుండా పారదర్శకంగా వీఆర్వోలు వ్యవహరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు అటువి భూముల పరిరక్షణ విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు మత్స్యకార గ్రామాల్లో కూడా తుఫాన్లు వచ్చే సమయంలో వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ సమయంలో గ్రామాల్లోనే మకాం వేసి మత్స్యకారుల ఆస్తులను పరిరక్షణకు చొరవ తీసుకోవాలన్నారు. నది వనరుల పరిరక్షణ కూడా చూపాలని ఈ సందర్భంగా తాసిల్దార్ విఆర్వోలకు సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వీఆర్వోలు పరిష్కరించే విధంగా చూడాలని ఏ సమస్య అయినా గ్రీవెన్స్ కి వెళ్తే సహించేది లేదని ఈ సందర్భంగా తాసిల్దారు వీఆర్వోలుకి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప తాసిల్దార్ సంజీవ్ కుమార్, ఆర్ ఐ మాధురి కూడా పాల్గొన్నారు.

# ఘనంగా దాడితల్లిమ్మకి శాకాంబరీ అలంకరణ



**బొబ్బిలి, జూలై 16, మేజర్ న్యూస్:** పట్టణం లోని గొల్లపల్లి ఉన్న దాడి తల్లి అమ్మవారి కి బుధవారం శాకాంబరీ అలంకరణ చేపట్టడం జరిగింది. ఈ మేరకు ఉదయాన్నే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తుల కు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.




# హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, జూలై 15, మేజర్ న్యూస్:** మండలంలోని గుషిణి గ్రామంలో రెవెన్యూ ఆక్రమణలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని జైబీమ్ రావు భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు చెప్పారు. నెల్లిమర్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో సర్వే నెంబరు 80,79,65/15లో ఆక్రమణలు ఉన్నాయని రెవెన్యూశాఖ గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతితే ఆక్రమణదారులు వాటిని తొలగించారని చెప్పారు. ఇదంతా అధికారులకు తెలిసినా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణలపై జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కి ఫిర్యాదు చేస్తే ఆయన ఆదేశాలు మేరకు తహశీల్దార్ సదరు ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని చెప్పారు.ఇప్పటికైనా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి చిన్నం అరుణ కుమార్, నాయకులు మామిడి కుమార్ రాజు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం: ఎమ్మెల్యే బేబీనాయన



**రామభద్రపురం, జూలై 16, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. మండల పరిధిలోని శిష్టు సీతారాంపురం గ్రామంలో జిల్లా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. గతంలో ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చడమే తమ కర్తవ్యమని తెలిపారు. ఇప్పటికే మెగా డీస్సీ, తల్లికి వందనం, పింఛన్లు పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహించారని, త్వరలోనే అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్టు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెల పాలని కోరారు. అలాగే సీతారాంపురం గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల స్థలాలు, మంచినీటి కుళాయిల సవ స్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు, ఎంపీటీసీలు భవిరెడ్డి చం ద్ర, వసంతుల తిరుపతినాయుడు, భవిరెడ్డి శంకరరావు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చౌక్కాపు రామారావు టీడీపీ నాయకులు ముల్లు రాంబాబు, గంట సాయికుమార్, శిష్టు సత్యనారాయణ, కర్రోతు అప్పలనాయుడు, కర్రోతు వెంకన్న, యమున, వసంతుల వెంకటరావు, అల్లాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బేబీనాయన వ ఏహిళలతో సెల్ఫీ దిగడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే బేబీనాయనకు శిష్టు సీతారాంపురం గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించారు. భారీ ఎత్తున మందుగుండు సామాను కాల్చి పండగ వాతావరణంలో బేబీనాయనను ఆహ్వానించారు.

# తాగునీటి సమస్యకు నిధులు కేటాయింపు



**పూసపాటిరేగ, జూలై 16, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగ యాత పేటకు మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించడంతో స్థానిక సర్పంచ్ సీతారాం చేతపేట ప్రజల దాహార్తిని తీర్చేందుకు పైపులైన్ పనులను ప్రారంభించారు. గతంలో యాతపేట కు చెందిన ప్రజలు తాగునీటి సమస్యపై సర్పంచ్ సీతారాం దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో తాగునీటి సమస్యను ఎంపీపీ మహంతి కళ్యాణి తో సర్పంచ్ సీతారాం చర్చించారు. అందుకు వెంటనే స్పందించిన ఎంపీపీ కళ్యాణి సంబంధిత అధికారులను పిలిపించి పైపులైను అంచనాలు తయారు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను సుమారు మూడు లక్షల వ్యయం అవుతుందని అధికారులు ఎంపీపీ కి వివరించగా ఆమె వెంటనే స్పందించి మండల పరిషత్ నుంచి రక్షిత మంచినీటి పథక మరమత్తు పనులకు నిధులను కేటాయించారు. దీనితో వెంటనే సర్పంచ్ సీతారాం ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో పనులను ప్రారంభించడంతో యాతపేట కు చెందినవారు హర్షాత్రేఖాలను వ్యక్తం చేస్తున్నారు.

# ట్రిపుల్ ఐటీకి ఎంపికైన దివ్యాంగ విద్యార్థిని శ్రావణి



**బాడంగి, జూలై 16, మేజర్ న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో శ్రావణి పదో తరగతి చదివి 448 మార్కులు సాధించి దివ్యాంగుల రిజర్వేషన్ కోటాలో నూజువీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికయింది ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ శ్రావణి ఆమె సోదరి ఇద్దరూ ఇంటలెక్చువల్ డిజబిలిటీ లోపం ఉన్నందున 5వ తరగతివరకు పెదపదం గ్రామంలో చదివి తరువాత దగ్గరలో ఉన్నత పాఠశాల లేనందున 4ఏళ్ళు ఏ పాఠశాలలో చేరలేదు ఇద్దరూ డ్రాప్ అవుట్ అయ్యారు తరువాత వారి కుటుంబ సభ్యులు మీడియా ద్వారా దివ్యాంగులకు కూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఉన్నారని తెలుసుకొని బాడంగి పాఠశాలలో వారి వయసుకు తగ్గట్టు ఆర్టీఈ చట్టం ద్వారా 8వ తరగతిలో డైరెక్ట్ అడ్మిషన్ పొందారు దాని ఫలితంగా ఇద్దరు సోదరిలు శ్రావణి 448,విశాలాక్ష్మి 381 మార్కులు సాధించారు.శ్రావణి 448 మార్కులకు నూజువీడు ట్రిపుల్ ఐటీకి సెలెక్ట్ అయ్యింది. శ్రావణిని,ఆమె ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావుని బుధవారం హెచ్ఎం దత్తి.సత్యన్నారాయణ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# శానిటేషన్‌ను పరిశీలించిన డిఎల్ డిఓ కిరణ్ కుమార్



**బొబ్బిలి, జూలై 16: మేజర్ న్యూస్:** వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో శానిటేషన్ పై సిబ్బంది దృష్టి పెట్టాలని డివిజన్ పంచాయతీ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు.ఈ మేరకు బుధవారం మండలం లోని కలవరాయి గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ విఆర్ఎస్ కాల్స్ నిమిత్తం మరియు శానిటేషన్ నిమిత్తం సందర్శించారు. స్థానిక సర్పంచి తో మాట్లాడి ప్రతిరోజు కార్వేజ్ కలెక్షన్ క్రమం తప్పకుండా చేయవలసిందిగా మరియు వాటర్ ట్యాంక్స్ లోడినేషన్ కాలువలు పూడికతీత, మంచినీటి వాటర్ పైపులు డ్రైనేజీలో ఎక్కడ కలవకుండా చూడవలసిందిగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## విచారణ పేరుతో వైసీపీ నాయకులను హింసించడం తగదు

**- కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత**

**- పోలీసులు తీరును నిరసిస్తూ మాజీ మంత్రి సీదిరి ధర్నా**



**పలాస, జూలై 16, మేజర్‌న్యూస్:** విచారణ పేరుతో వైసీపీ నాయకులను హింసించడం తగదని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం మధ్యాహ్నం ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు తీరును నిరసిస్తూ మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్టేషన్ ఎదుట వైకాపా నాయకులతో కలసి ధర్నాకు దిగారు. మంగళవారం రాత్రి చిన్నబడాం గ్రామంలో టిడిపి,వైకాపా వర్గీయుల మధ్య జరిగిన కోట్లాటలో కొట్లాటకు సంభందం లేని ముగ్గురు వ్యక్తులను విచారణ పేరిట స్టేషనుకు మంగళవారం రాత్రి తీసుకువచ్చి విడిచిపెట్టకపోవడంపై మాజీ మంత్రి అసహనం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబ సభ్యులు,వైకాపా నాయకులతో కలసి పోలీసులను నిలదీశారు.తమ కౌన్సిలర్ భర్తతో పాటు మరో ఇద్దరు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.విచారణ అనంతరం ఉదయాన్నే విడిచిపెడతామని ఎందుకు విడిచిపెట్టలేదని ప్రశ్నించారు.గాయపడిన టిడిపి కార్యకర్తలు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేయడంతో అప్పలరాజు పోలీసులు మధ్య మాటల యుద్ధం జరిగింది. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని సిఐ పి.సూర్యనారాయణ,రూరల్ సిఐ తిరుపతిరావు కోరడంతో అప్పలరాజు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేకపోతే మళ్లి వచ్చి ధర్నా చేస్తానని హెచ్చరించి తన అనుచరుతో కలిసి వెనుదిరిగారు.

**ఎస్పి విచారణ చేపట్టాలి.**

చిన్నబాడాం కోట్లాటలో సంభందం లేని వ్యక్తులకు కేసులు కట్టడంపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు.ఇలాంటి గొడవల వల్లే గ్రామాలలో రెండు గ్రూపులుగా తయారు అవుతున్నాయని,సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించాలని, తప్పు చేస్తే కేసులు నమోదు చేయాలని, గొడవకు సంభందం లేని వ్యక్తులపై కేసులు కట్టడం సరికాదని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు.

## బాబు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు..

**: మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్**

**- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారు.**

**- కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయమిదే..!**

**- చంద్రబాబును నమ్మితే మోసం గ్యారంటీ.. అన్నది నిజం..!**

**- యువ నాయుకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య.**







**నరసన్నపేట, జూలై 16, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ దుయ్యబట్టారు. బుధవారం ఉర్లాం సన్ ఫంక్షన్ ప్లాజా లో జరిగిన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇప్పుడు సూపర్ సిక్స్ గూర్చి మాట్లాడడానికి లేదన్నట్టుగా చంద్రబాబు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజల్లో చంద్రబాబును నమ్మి మళ్లీ మోసపోయామని ప్రజల్లో భావన మొదలైందని అన్నారు. అధికారం చేపట్టి 13 నెలలు అవుతున్నా తూతూ మంత్రంగా ఒక గ్యాస్ సిలిండర్, అరకొరగా తల్లికి వందనం మినహా చేసింది ఏమీ లేదని గుర్తు చేశారు. ప్రభుత్వ మోసాలను ప్రశ్నిస్తున్న వారిపై రాజ ద్రోహం కేసులు పెడతామంటూ బెదిరించడం కూటమి ప్రభుత్వ ఘనకారంగా పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ప్రతిపక్షంగా పోరాడుతామని కృష్ణ దాస్ అన్నారు. సంక్షేమ పథకాల వారధి సారధి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వచ్చిన ప్రజాదరణ దీనికి ఉదాహరణని చెప్పుకొచ్చారు. వైసిపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు అరాచకాలు గూర్చి ప్రజలకు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు నయవంచన చేసిందని, బూటక హామీలతో అధికారంలోకి వచ్చి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందన్నారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గూర్చి ఇంటింటికి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూపు వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జడ్పిటిసి చింతు రామారావు మండల అధ్యక్షులు లుకలాపు రవి , రాష్ట్ర పొందర కూరకుల కార్పొరేషన్ విభాగ అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు %ఖ జ౧% గుప్తా , జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు పుట్ట ఆదిలక్ష్మి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుబెల్లి వెంకట రమణి, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు బగ్గ రమణయ్య , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్,మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్,మండల మహిళా అధ్యక్షురాలు అంపోలు సునీత , పట్టణ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్ , బబ్బోది ఈశ్వరరావు , మండల విప్ వైశ్య రాజ్ కేశవరాజు , స్థానిక సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, ఎంపిటిసి నడిమింటి శాంతారావు , మండల సెల్ అధ్యక్షులు సతివాడ రామినాయుడు , మండల సర్పంచ్లు ,ఎంపీటీసీలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరీ ఇంత నిర్లక్ష్యమా.. బతికున్నవాళ్లను చంపేశారు!



**మెలియాపుట్టి, జూలై 16, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టిలో గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అర్హులైన ఇద్దరు విద్యార్థులు తల్లికివందనం పథకం వర్తించలేదు. మెలియాపుట్టి రెడ్డిక వీధికి చెందిన ఎం.కృష్ణవేణికి మోక్షిత్(6వ తరగతి), షారూఖ్ (3వ తరగతి) పిల్లలు ఉన్నారు. గతంలో సచివాలయ సిబ్బంది చేపట్టిన హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో ఆ కుటుంబాన్ని చూపించలేదు. దీంతో ఆన్లైన్లో ఇద్దరు విద్యార్థులు చనిపోయినట్లు చూపించడంతో ఆమె కార్యాలయాల చుట్టూ తిరుగుతుంది. అదే విధముగా దుక్క ధన్య శ్రీ నాలుగో తరగతి చదువుతున్నది. తల్లి దుక్క దేవి పేరిట లేని భూమి 10 ఎకరాలు మెట్టు భూమి ఉన్నదని నమోదు చేసి తల్లికి వందనం అందలేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్ కు వివరణ కోరగా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అధికారులతో చర్చించి వీలైనంత తొందరలో తల్లికి వందనం అందేలా చర్యలు చేపడుతామని ఎంపీడీవో తెలిపారు.

## పీ4 కార్యక్రమం విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శ్రీకాకుళం, జూలై 16, మేజర్ న్యూస్: పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్‌ఏ2047లో భాగంగా జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో జరిగిన శిక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం కన్సల్టెంట్ బి. బలరాం బంగారు కుటుంబాల ఎంపిక, దత్తత విధానాలపై అధికారులకు సవివరంగా వివరించారు.

**దత్తత ప్రక్రియలో జాప్యం వద్దు :** జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 75,566 బంగారు కుటుంబాల్లో కేవలం 9,494 కుటుంబాలు (12.56%) మాత్రమే దత్తతకు ఎంపికయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. పలాస, జి.సిగడంలలో దత్తత శాతం చాలా తక్కువగా ఉండగా, మెళియపుట్టిలో 100%, శ్రీకాకుళం (అర్బన్)లో 94.98% పురోగతి నమోదైందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి దత్తత ప్రక్రియ పూర్తి కావాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. డేటా ఎంట్రీలో తప్పు ఉండరాదని, కొన్ని మండలాల్లో మార్గదర్శకుల గుర్తింపు ఆలస్యం అవుతుండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బంగారు కుటుంబాల తుది జాబితా తయారీకి జూలై 18 నుంచి 25లోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబితాను సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించి, అవసరమైతే కొత్త కుటుంబాలను చేర్చనున్నారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికి తుది జాబితాలో ఉన్న కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆర్థికం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం మార్గదర్శకులను త్వరగా గుర్తించి, వారి పరిధిలోని బంగారు కుటుంబాలకు దత్తత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. "రూట్స్" యాప్ ద్వారా ప్రజల నుండి వివరాలను సేకరించాలని సూచించారు. పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ కోరారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారులు, ప్రణాళిక విభాగం అధికారులు, నియోజకవర్గ విజనరీ ప్లాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికోద్యమంలో దళితుల పాత్ర కీలకం

## - డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్



**పెద గంట్యాడ, జూలై 16, మేజర్‌న్యూస్:** కార్మికోద్యమం లో దళితుల పాత్ర కీలకమని దళిత హక్కుల పోరాట సమితి ( డి.హెచ్.పి.ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్ అన్నారు . బుధవారం పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ లో ఉక్కు ఉద్యోగి జి. ఆనంద్ ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. డి.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి జె.వి.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల జరిగిన దేశ వ్యాప్త సమ్మె లో 35 కోట్ల మంది పాల్గొన్నా రని ఇందులో 5 కోట్ల మంది దళితులు పాల్గొన్నారని అన్నారు. పరిశ్రమలు దళితుల ఆత్మ గౌరవమని , ఈ పరిశ్రమలను కాపాడుకోవడం కోసం ఎలాంటి పోరాటంకైనా సిద్దమని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఆధునిక దేవాలయాలనీ ,ఈ పరిశ్రమలను కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తామని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దళితులు అగ్ర భాగాన నిలుస్తారని అన్నారు .విశాఖ ఉక్కు కర్మాగారం లో 34 సంవత్స రాల సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఆనంద్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరు సాగించారని కొనియాడారు . ఈ కార్యక్రమం లో ఆనంద్ ను డి.హెచ్.పి.ఎస్. శ్రేణులు శాలువా , బోకెలతో ఘనంగా సత్కరించారు . పెద గంట్యాడ సీపీఐ శాఖా కార్యదర్శి పి. దుర్గా రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజు .జి.రాంబాబు , సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ , కార్యవర్గ సభ్యురాలు కె. వనజాక్షి , ఉక్కు ఏ.ఐ.టి. యూ సి పూర్వ అధ్యక్షులు జి. బోసు బాబు , ఉక్కు ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు పెట్ల వెంకట రమణ , ఏ. ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి కె. అచ్యుత్ రావు, సీపీఐ నాయకులు అప్పా రి విష్ణు మూర్తి , పిల్లా పద్మ , పి.దుర్గా రావు , పల్లేటి పోలయ్య, ఆనంద్ , దళిత నేతలు మండే సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నాం :ఎమ్మెల్యే గంటా



**పద్మనాభం, జులై 16, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పరంగా అట్టడుగు స్థాయికి దిగజారిన రాష్ట్రాన్ని ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని,అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.తొలి అడుగు- సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం పద్మనాభం మండలం, రేవిడి -వెంకటాపురం పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పనితీరుపై వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అనేక దిగ్గజ కంపెనీలు క్యూ కడుతున్నాయని,వాటి ద్వారా లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ చొరవ కారణంగా విశాఖలో టీసీఎస్, గూగుల్ ,కాంగ్నిజెంట్, సత్వా,తదితర కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయన్నారు. అలాగే వైసీపీని మించి సంక్షేమాన్ని అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందామని ఎమ్మెల్యే తెలిపారు. 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా, 25 లక్షల మందికి అదనంగా మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు తీరును వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో రామాలయం ఉత్సవాల్లో పాల్గొని, అన్నసంతర్పణ జరిపారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. ఎం.విజయ్ కుమార్,పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురిమిన లీలావతి,మాజీ జడ్పిటిసి కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, ఆవాల గంగరాజు,మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు బోధల పావని,నియోజకవర్గ టిడిపి నాయకులు బి.ఆర్.బి. నాయుడు,ఆర్ఏఎన్ మూర్తి,మజ్జి నారాయణమూర్తి,మజ్జి నందీశ్వరరావు,పద్మనాభ మండల టిడిపి నాయకులు సాగి కృష్ణమూర్తి రాజు, మొకర అన్నమయ్య,గొర్రెపాటి పెద ఎర్నాయుడు,కర్ణుడి శ్రీరాములు,బర్నాల సత్య శ్రీనివాసరావు, పొట్నూరు సర్పంచ్ శ్రీనివాసరావు,పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి నాయుడు, పాండ్రంకి అప్పలనాయుడు, చందక అప్పలరాజు,సబ్బవరపు రాము,కొవ్వాడ బూత్ కమిటీ నమాజీ కన్వీనర్ పొన్నాడ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నిత్యావసర వస్తువులు, నగదు సహాయం



**గాజువాక, జూలై 16, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంనకు గుర్రై అకాలమరణం చెందిన ఫార్మసిటీ ఉద్యోగి ఎర్రి బాబు కుటుంబానికి స్థానిక అగనంపూడి, పెదమడక గ్రామము శ్రీ పద్మ మార్కండేయ సేవ సంఘం సభ్యులు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు మరియు 5000/- నగదు సహాయం చేయుడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ పప్పు రాజారావు మాట్లాడుతూ కులమతా లకు అతీతంగా మార్కండేయ సేవా సంఘం చేయు కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కొలిపాక అప్పారావు, దొడ్డి దేముడు, బేతా హనుమంతు రావు, గుదే సుశీల గజేంద్ర రావు, గుదే గజేంద్ర రావు, గందోలి నరసింగా రావు, వానపల్లి జగ్గా రావు, గుదే రాజు, గందోలి నాగేంద్ర కుమార్ మొదలగువారు పాల్గొన్నారు

# డైరీ ఫారం స్థలం కబ్జాకు గురికాకుండా అధికారులు పరిశీలన



**ఆరిలోవ, జూలై 16, మేజర్‌న్యూస్:** సూపరి పాలన తొలి అడుగు జరిగిన కార్యక్రమంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామ కృష్ణ బాబు పర్యటనలో భాగంగా 12వ వార్డు గణబాబు నగర్ ఎదురుగా ఉన్న డైరీ పారం కాళీ స్థలం కబ్జాకు గురికాకుండా, కొంతమంది అల్లరి మూకలు, గంజాయి, మద్యం సేవించి దొంగతనాలు పాల్పడుతున్నారని స్థానిక మహిళలు ఫిర్యాదు చేయడంతో దీనిపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే కాళీ స్థలం చుట్టూ ముళ్ళకంచెను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం పశు సంవర్ధక శాఖ అధికారులు జే డి ఆర్ కరుణాకరరావు, డి.డి నిలయ్య, డా. అశోక్ ,జీవీఎంసీ డి ఈ వెంకటరావు , టిడిపి వార్డు అధ్యక్షులు గాడి సత్యం తో కలసి పెన్షంగ్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు.

# గంగవరం వాకింగ్ ట్రాక్‌లో విద్యుత్ దీపాల పునరుద్ధరణ



**పెద గంట్యాడ, జూలై 16, మేజర్‌న్యూస్:** గంగవరం వాకింగ్ ట్రాక్ లో విద్యుత్ దీపాలు వెల్లడం వెలగడం లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుకు వార్డు కార్పొరేటర్, జివిఎంసి డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి స్పందించారు. జీవీఎంసీ అధికారులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన గంగవరం చేరుకొని విద్యుత్తు దీపాలను వెలిగించారు. గంగవరం గ్రామానికి చెందిన కొవిరి కృష్ణ, అర్జిల్లి బంట్రోతు ( బాలు), సిహెచ్ నవీన్ తదితరులు వాకింగ్ ట్రాక్ లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని డిప్యూటీ మేయర్ కు ఫిర్యాదు చేశారు. ప్రజలు నడిచేందుకు, క్రీడాకారులు ప్రాక్టీస్ చేసేందుకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. వెంటనే స్పందించిన డిప్యూటీ మేయర్ గోవిందరెడ్డి, వార్డు ప్రెసిడెంట్ ముసలయ్య లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయస్థానాల్లో పాత కేసులకు స్వస్తి పలికేందుకు కొత్త మార్గం

## - గాజువాకలో ర్యాలీ నిర్వహించిన న్యాయమూర్తులు

**గాజువాక, జూలై 16, మేజర్‌న్యూస్:** సంవత్సరాల తరబడి కోర్టులో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునని గాజువాక అదనపు జిల్లా జడ్జ్ జీ.షణ్ముఖరావు సూచించారు. గాజువాక కోర్ట్ కాంప్లెక్స్ వద్ద బుధవారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమ అనంతరం ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైర్మన్ 13వ అదనపు జిల్లా జడ్జ్ షణ్ముఖరావు, 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్ కవిత, మూడవ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పల్లవి, అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ లక్ష్మి ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యశోద వేదమణి, సెక్రటరీ చిరంజీవి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బృహత్ ప్రణాళికపై సలహాలు, సూచనల స్వీకరణకి అనూహ్య స్పందన




**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** వి ఎం ఆర్ డి ఎ రూపొందించిన బృహత్ ప్రణాళిక -2041 పై సలహాలు సూచనల స్వీకరణ కి అనూహ్య స్పందన లభించింది. బుధవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయంలో మూడవ అంతస్తు సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, స్వయంగా వినతులు స్వీకరించారు. నగర ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు , వంశీ కృష్ణ శ్రీనివాస్ , విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతి రాజు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ు, జీవీఎంసీ కార్పొరేటర్లు ఎస్.పద్మా రెడ్డి, స్టాలిన్ తదితరులు పాల్గొని తమ పరిధిలోని, తమ దృష్టికి వచ్చిన మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పలు సూచనలు చేశారు. మాస్టర్ ప్లాన్ లోని లోపాలను సరిచేయాలని సూచిస్తూ వినతులు అందజేశారు. వీరితో పాటు వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులు, పలు రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని వినతులు అందజేశారు. వినతులను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ ( ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ తెలిపారు.

### వచ్చిన ముఖ్యమైన వినతులు

1) రుషికొండ సర్వే నెంబర్ 25లో ఎ1 గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ప్రతిపాదిత 60 మీటర్ల రహదారిని విభాగిని నుండి ఇరువైపులా 30 మీటర్లు ఉండేవిధంగా మాత్రమే అలైన్మెంట్ ఉండాలని స్థానిక స్థల యజమానులు కోరారు. 2) దసపల్లా హిల్స్ సర్వే నెంబర్ 1196 లో నౌరోజీ రోడ్ నుంచి వాల్తేరు మెయిన్ రోడ్డు కి కలిపే రహదారి విస్తరణ ప్రస్తుతం నిలిపివేయాలని దసపల్లా హిల్స్ లే అవుట్ స్థలాల యజమానులు కోరారు 3) నిడిగట్టు గ్రామంలో ప్రతిపాదిత 24 మీటర్ల రహదారి నిర్మాణం వద్దని స్థానిక రైతులు మరియు గ్రామస్తులు కోరారు. 4) నేరేళ్ళ వలస రెవెన్యూ గ్రామంలో ఎస్ఒఎస్ వద్ద ప్రతిపాదిత 70 మీటర్ల రహదారి అలైన్మెంట్ను మార్పు చేయాలని స్థానిక మధ్యతరగతి స్థల యజమానులు కోరారు. 5) సర్వే నెంబర్ 337/407 మధురవాడ గ్రామంలో రామానాయుడు స్టూడియో దరి జర్నలిస్టుల లే అవుట్ మీదుగా ప్రతిపాదించిన 18 మీటర్ల రహదారిని తొలగించాలని సంఘ ప్రతినిధులు కోరారు. 6) సర్వే నెంబర్ 101(రుషికొండ) లో 33 అడుగుల ప్రతిపాదిత గ్రీన్ బెల్ట్ ను తొలగించాలని ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త విజ్ఞప్తి. 7) మధురవాడ సర్వే నెంబర్ 374/1 , ఎల్ పి నెంబర్ 74/88 లో ప్రతిపాదిత 60 అడుగులు రహదారి స్థానే 40 అడుగుల రహదారిని కొనసాగించాలని స్థానికులు వినతి. 8) హనుమంతువాక నుంచి జోడుగుళ్లపాలెం వరకు ప్రతిపాదిత 100 అడుగుల రహదారిని 60 అడుగులకు పరిమితం చేయాలని స్థానిక గృహ యజమానులు కోరారు . 9) అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు నుంచి రైల్వే న్యూ కాలని వరకు గల ప్రతిపాదిత 100 అడుగుల రహదారి నీ 60 అడుగులకు పరిమితం చేయాలని పలువురు స్థానిక వ్యాపారులు నుంచి వినతి. 10) సర్వే నెంబర్ 76/5 గుడిలోవ పరిధిని ఎకో జోన్ నుంచి నివాస జోన్ గా మార్పు చేయాలని స్థానికులనుంచి విన్నపం 11) లంకలపాలెం నుంచి షీలా నగర్ వరకు ప్రతిపాదించిన 80 మీ రహదారి స్థానే 60 మీ రహదారిని కొనసాగించాలని కార్పొరేటర్ స్టాలిన్ వినతి పత్రం సమర్పించారు. 12) స్థానిక భూలోకమాత ఆలయం వద్ద రహదారి విస్తరణ ప్రతిపాదనను విరమించుకోవాలని గ్రామ ప్రజలతో కలిసి కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి విజ్ఞప్తి చేసేరు. 13) విజయనగరం, వీటీ అగ్రహారం సర్వే నెం. 115,116 గుండా ప్రతిపాదించిన 60 అడుగుల రహదారి తొలగించాలని స్థానికులు విన్నవించుకున్నారు. 14) మధురవాడ వైజాగ్ కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన ప్రస్తుతమున్న 60 అడుగుల రహదారిని 100 అడుగుల వెడల్పు రహదారిగా చేసిన ప్రతిపాదనలను పునః పరిశీలించాలని స్థానిక పోతినమల్లయ్యపాలెం గృహ యజమానులనుంచి విజ్ఞప్తి. 15) వేపగుంట , పినగాడి రహదారిని నిర్మించేందుకు సత్వరమే వేగవంతమైన చర్యలు తీసుకున్న నేపథ్యంలో చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారిని, కమిషనర్ శ్రీ కె ఎస్ విశ్వనాధన్ గారిని గ్రామస్తులు, మాజీ సర్పంచ్ బైలపూడి జయరామ్ , గ్రామస్తులు అభినందించారు.

# 23న జోన్-4లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూలై 23వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 23-07-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

# 1200 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం : ఆర్డీవో




**చీపురుపల్లి జూలై 16 మేజర్ న్యూస్:** 1200 మంది ఓటర్లు దాటిన ప్రతి పోలింగ్ బూత్ లో అదనపు పోలింగ్ కేంద్రంను ఏర్పాటు చేయాలని చీపురుపల్లి ఆర్డీవో ఆశయ్య అధికారులకు సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతో పోలింగ్ కేంద్రాల సమస్యలపై ఆయన చర్చించారు. చీపురుపల్లి మండలం నిమ్మలవలస పంచాయతీ సంబంధించి చొక్కారపాలెంలో అదనపు కౌంటర్ ను ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీటీసీ అధికారుల శ్రీనివాసరావు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, తెలుగుదేశం పార్టీ నుండి గవిడి నాగరాజు, రౌతు నారాయణరావు, బిజెపి నాయకులు నీలకంఠం, జనసేన నాయకులు కోట్ల కృష్ణ, తహసీల్దార్ డి ధర్మరాజు, ఇంచార్జ ఆర్ ఐ అంకమ్మ, సర్వేయర్ శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తూనే సంక్షేమ పథకాలు: కళా



**చీపురుపల్లి, జూలై 16, మేజర్ న్యూస్:** అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పట్టణంలోని జి అగ్రహారంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగింది. అంతకు ముందు జి. అగ్రహారంలో రూ.20.30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, కె త్రిమూర్తుల రాజు, రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఎంపీపీ రౌతు కాంతమ్మ, ఆరతి సాహు, మీసాల కాశి, గడె సన్యాసప్పల నాయుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్పొరేటర్లకు
# గట్టిగా షాక్.!



**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)**

విశాఖ రాజకీయాలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అటు కూటమి పక్షాలు, ఇటు వైసిపి పక్షం మధ్య ఇటీవల మేయర్ ఎన్నికల నుంచి రగడ కొనసాగుతుంది.ఇది వరకు మేయర్ గా పనిచేసిన వైసిపి అభ్యర్థి హరి వెంకట కుమారిని ఎలాగైనా దించేసి ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కూటమిపక్షం నిర్ణయం తీసుకుంది. సంఖ్యాపరంగా చూస్తే కూటమి పక్షానికి అది అసాధ్యం, కానీ కొందరు వైసిపి కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకోవడం ద్వారా మేయర్ స్థానాన్ని కూటమి ప్రభుత్వం చేజిక్కించుకుంది.వైసిపి విప్ జారీ చేసినప్పటికీ కూడా కొందరు ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఆ విప్ ను ధిక్కరించి గీత దాటి అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడమే పెద్ద చర్చకు దారి తీసింది. మేయర్ స్థానాన్ని కోల్పోయిన వైసీపీ మాత్రం ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకుంది. అక్కడితో ఆగకుండా హైకోర్టు వరకు కూడా వెళ్ళింది.విప్ దిక్కరించి పార్టీ ఫిరాయింపు కు పాల్పడినందుకు సదరు వైసీపీ కార్పొరేటర్ల పై అనర్హత వేటు వేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు జిల్లా కలెక్టర్ కు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఆగ మేఘాల మీద 27 మంది వైసిపి కార్పొరేటర్లకు సోమవారం నోటీసులు జారీ చేశారు.పార్టీ ఫిరాయింపులపై వారం రోజులలోగా వివరణ ఇవ్వాలని ఆ నోటీసులకు పేర్కొనడం జరిగింది. అసమ్మతి కార్పొరేటర్లు ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కార్పొరేటర్ పదవి కోల్పోవలసి ఉంటుంది. దీంతో ఇప్పుడు విశాఖలో ఈ టాపిక్ పై పెద్ద చర్చ నడుస్తుంది.వైసీపీ నుంచి టిడిపి అలాగే జనసేన, బిజెపిలోకి చేరిన 27 మంది కార్పొరేటర్లకు విషమ పరీక్షగా మారింది. అయితే ఈ విషయమై ఇదివరకే పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని జిల్లా కలెక్టర్ కు తైనాల విజయ్ కుమార్ లేఖ రాయడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందించకపోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. అయితే ఎట్టకేలకు కోర్టు స్పందించడంతో పార్టీ ఫిరాయించిన వైసీపీ కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. తక్షణమే వారిపై అనర్హత వేటు వేసి, వచ్చే ఎన్నికలలో వారు పోటీ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ పిటిషన్ లో కోరడం జరిగింది. ఒకవేళ అలా జరగని పక్షంలో కలెక్టర్ ను కూడా కేసులో ఇన్వాల్వ్ చేస్తామని ఆయన పేర్కొనడం జరిగింది.ఊహించని పరిణామంతో పార్టీ ఫిరాయించిన వైసిపి కార్పొరేటర్లు ఒక్కసారిగా షాక్ కు గురవడం జరిగింది. తమకు అందిన నోటీసుల మేరకు వారం రోజులలోగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది.అలా కాని పక్షంలో చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.ఈ నోటీసుల వ్యవహారంపై ఇప్పటికే కూటమి పక్షాలు సమాలోచనలో పడ్డాయి. మేయర్ స్థానాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయాలో అవి చేయడానికి అధికారపక్షం సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎట్టి పరిస్థితులలోనూ మేయర్ పీఠాన్ని వదులుకోవడానికి అయితే సిద్ధంగా లేదు. వైసీపీతో తాడో పేడో తేల్చుకోవడానికి సంసిద్ధంగా ఉంది. ఇప్పటికే దీనిపై టిడిపి, జనసేన,బిజెపి నాయకులు మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి తన పార్టీలో చేరిన వారిని కాపాడుకునేందుకు కూటమి పక్షాలు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి.వైసీపీకి గట్టిగా కౌంటర్ ఇచ్చేందుకు కూటమి పక్షాలు సిద్ధంగా ఉన్నాయి.మరోవైపు వైసీపీ అయితే మాత్రం ఫ్యాన్ గుర్తుపై గెలిచి కూటమి పక్షానికి అనుకూలంగా వ్యవహరించిన కార్పొరేటర్ల ను మాత్రం ఎట్టి పరిస్థితులను వదిలే ప్రసక్తి లేదని స్పష్టతతో ఉంది. వారిపై చర్యలు తీసుకోవలసిన అంటూ వైసిపి నాయకులు గట్టిగా చెబుతున్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి కీలక మేయర్ పదవిలో ఉన్న హరి వెంకట కుమారుని ఆ పదవి నుంచి దించేయడంలో తమ పార్టీ కార్పొరేటర్ సహకరించడం పట్ల వైసీపీ నేతలు మండిపడుతున్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసిన నటుడు ఆర్. నారాయణమూర్తి



**పార్వతీపురం, జులై 16, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్వతీపురంలోని ఎమ్మెల్యే విజయ్ చంద్ర నివాసంలో కలిసి తాను రూపొందించిన సినిమా యూనివర్సిటీ ,, పేపర్ లీక్,, ఆగస్టు 22న రిలీజ్ కానుందని సినిమా విజయవంతం అయ్యేందుకు సహకరించాలని నారాయణమూర్తి కోరారు. సినీ ప్రమోషన్లో భాగంగా రాజకీయ సామాజిక వర్గ పెద్దలను కలిసి యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం గురించి వివరిస్తున్నట్లు నారాయణమూర్తి ఈ సందర్భంగా తెలిపారు. కాగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆర్.నారాయణమూర్తిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందించారు. సామాజిక దృక్పథంతో సినిమాలు నిర్మించే ఆర్ నారాయణమూర్తి తాజా సినిమా యూనివర్సిటీ పేపర్ లీక్ విజయవంతం కావాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకాంక్షించారు.

## మధ్యవర్తిత్వ రాజీ మార్గమే - రాజ మార్గం

### న్యాయ సేవాసంఘం అధ్యక్షురాలు హరిప్రియ



**పాలకొండ, జూలై16, మేజర్ న్యూస్ :** కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులకు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవడమే రాజ మార్గమని మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షురాలు సిహెచ్ హరిప్రియ అన్నారు. బుధవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, కక్షిదారులు, ప్రజలకు అవగాహన కొరకు మధ్యవర్తిత్వం- దేశం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది చట్టంలో ఒక భాగమని అన్నారు. రాజీ చట్టం 1996 ప్రకారం దేశంలో వివాదాలను పరిష్కరించడానికి ఈ చట్టం ఎంతగానో ఊయోగపడుతుందని తెలిపారు. ఇది మధ్యవర్తిత్వం, రాజీ ద్వారా వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేయడానికి ఒక చట్టబద్ధమైన రూపురేఖలను అందిస్తుందన్నారు. వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ ప్రక్రియను ఏర్పాటు చేస్తుందన్నారు. కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా పరిష్కరించడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గమని వివరించారు. ఈ చట్టాన్ని 2015, 2019 లలో సవరణలు జరిగాయని, తద్వారా మధ్యవర్తిత్వ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, చేయడానికి దోహద పడుతోందన్నారు. న్యాయస్థానాల కంటే మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను వేగంగా పరిష్కరించవచ్చునని సూచించారు. న్యాయస్థానాలకు వెళ్లకుండానే, శాంతియుతంగా, సమర్థవంతమైన మార్గంలో సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చు న్యాయస్థానాలలో అయ్యే ఖర్చు కన్నా తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సి ఐ చంద్రమౌళి, ఎస్సై ప్రయెగా మూర్తి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.




### పొగాకు వ్యతిరేక

## సంతకాల ప్రచార కార్యక్రమం

### ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ



**పార్వతీపురం, జూలై 16, మేజర్ న్యూస్ :** పొగాకు తో ఆరోగ్యం పై చూపే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. పొగాకు నియంత్రణ కార్యక్రమం మాసోత్సవాల్లో బాగంగా పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల ప్రచారం కార్యక్రమాన్ని బుధవారం ఐటిడిఏ కార్యాలయంలో ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన బ్యానర్ పై ముందుగా ఆయన సంతకం చేసి అందరికీ పిలుపునిచ్చారు.అధికారులు,సిబ్బంది పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల చేశారు. కార్యక్రమంలో పిఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి ఆకవర్చుకోవాలని ఆరోగ్యానికి చేటు కలిగించే దురలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు.ప్రస్తుత జీవన విధానంలో పొగాకు వినియోగాన్ని నియంత్రించాల్సిన ఆవశ్యకత చాలా ఉందని,ఇప్పటికే పలు శాఖలు సమష్టిగా కృషి చేస్తున్నాయని, ప్రజలందరూ భాగస్వాములై ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాన్ని నిర్మించడంలో తోడ్పడాలన్నారు. సిగరెట్, బీడి,చుట్ట,ఖైనీ,గుట్కా మొదలగు పొగాకు ఉత్పత్తుల వినియోగంతో ఎంతో మంది క్యాన్సర్ మొదలగు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని,అంతేకాక పర్యావరణంపై ప్రభావం చూపుతుందని వీటిని నియంత్రించడంలో అందరూ భాగస్వాములు కావాలని,ముఖ్యంగా యువతరం ముందడుగు వేయాలని కోరారు.అనంతరం అందరిచే పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కెవిఎస్ పద్మావతి,ఎన్సీడి జిల్లా ప్రోగ్రాం అధికారి డా టి. జగన్ మోహనరావు, ఐసిడిఎస్ పిడి కనకదుర్గ, ప్రోగ్రాం అధికారులు డా రఘు కుమార్,డా కౌశిక్,క్వాలిటీ కన్సల్టెంట్ డా రఘు,కౌన్సిలర్ భవాని,డెమో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో సుపరిపాలనకు తొలి అడుగు



**సీతానగరం, జూలై 15, మేజర్ న్యూస్:** పార్వతిపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలం రామవరం గ్రామంలో బుధవారం టిడిపి నాయకులు కొల్లి సురేష్. పెంట సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది సుపరిపాలన పై ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలగవలస గ్రామానికి పంచాయతీ భవనం కావాలి: రాము



**పార్వతీపురం, జులై 16, మేజర్ న్యూస్ :**పార్వతీపురం మండలం పార్వతీపురం మన్యం జిల్లా వెలగవలస పంచాయితీ పంచాయతీలో గ్రామం లో 2000 మంది జనాభా ఉన్నారు. గ్రామానికి పంచాయతీ భవనం కావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారని సి పి యం నాయకులు పి. రాము కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీలో పంచాయతీ భవనం కావాలని ప్రజలందరూ కూడా కోరుతున్నారన్నారు.ఈ పంచాయతీకి సెక్రెటరీ ములగ సచివాలయం నుంచి వస్తున్నారు. అలాగే గ్రామ ప్రజలు అంతా ప్రతీ ఒక్క అవసరానికి సూదుర ప్రాంతం లో ఉన్న ములగ వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక మా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సచివాలయం లేదా పంచాయతీ భవనం మంజూరు చేయాలనీ కోరుతున్నారు అన్నారు.ఇక్కడ ప్రభుత్వ భవనం లేకపోవడం వలన పంచాయతీ కార్యదర్శి ములగ గ్రామానికే పరిమితమాతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మా పంచాయతీకి సెక్రెటరీ ఒక బిల్డింగును ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాంఅన్నారు.సిపిఎం పార్టీ నాయకులు పి రాము డిమాండుచేశారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ సర్పంచు మిల్లికి దానమ్మ తాడింగి సింగురు కద్రక జాండూ కద్రక నారాయణ కంద్రిక దాలయ్య మెల్లిక సీతయ్య పోవాలా నూకరాజు పిన్ లో కి చెందిన కొండ గొర్రె చింతామణి కద్రక ముస కేంద్రిక బేసు మండింగి చెంబు మెల్లిక బిరుసు తాడింగే నారాయణ మెల్లిక జగన్నాథం మెల్లిక కృష్ణ సిదరపు సాయమ్మ తాడింగి కామమ్మ పోవాలా కాంద్రు తాడింగే నూకాలమ్మ మెల్లిక వెంకయ్య కొండ గొర్రె గాంధీ కొండ గొర్రె ముత్యాలు కొండ గొర్రె శింపా పాల్గొన్నారు.

## అనురాధ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ తనుజారాణి



**పార్వతీపురం, జులై 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం 15వ వార్డు వైసిపి కౌన్సిలర్ సభ్యులు చీకటి అను రాధ కుటుంబాన్ని బుధవారం స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు తో కలిసి ఆరుకు ఎంపీ గుమ్మా తనుజారాణి పరామర్శించడం జరిగినది. ఇటీవల కౌన్సిలర్ మామయ్య ఎగిరెడ్డి భాస్కరరావు తండ్రి స్వర్గస్థులు అయినారు అన్న విషయం తెలుసుకునీ చాలా విచారం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, వార్డు కౌన్సిలర్ సభ్యులు సంగంరెడ్డి లక్ష్మి పార్వతి, సువ్వాడ లావణ్య, ఎంపీపీ మజ్జి శోభారాణి, సర్పంచ్ పెండా స్రవంతి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## అతివలకు అండగా వన్ స్టాప్ సెంటర్: ఏఎస్పీ



**పార్వతీపురం, జూలై 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల వన్ స్టాప్ సెంటర్ ను పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారి అంకిత సురాన,జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత తో కలిసి బుధవారం సందర్శించారు. వన్ స్టాప్(సఖి) కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పోస్కో కేసులో బాధితురాలకు వన్ స్టాప్ కేంద్రం అందిస్తున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి ఇప్పటి వరకు అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పని చేసే ప్రదేశంలో మహిళల రక్షణ కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు, లోకల్ కంప్లైంట్ కమిటీల ఏర్పాటు కోసం తెలుసుకొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 435 కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీల నుండి ప్రతీ నెల నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. మహిళలు కార్యాలయంలో నిర్భయంగా పని చేసుకునేలా ఇంటర్నల్ కమిటీలు పని చేయాలని తెలిపారు. ప్రీమేరిటెల్ కౌన్సిలింగ్ కోసం అడిగి తెలుసుకున్నారు.కాలేజీ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జన సందోహం ఉండే ప్రాంతంలో తల్లి పాలుఇచ్చుకునేందుకు గదులు ఏర్పాటు గురించి ఆరా తీశారు.అన్ని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో ఇవి ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు.భార్య భర్తల మధ్య గొడవలకు కొత్త పద్ధతుల ద్వారా కౌన్సిలింగ్ జరిపి వారిని కలిసి ఉండేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు



**గరుగుబిల్లి, జులై 16, మేజర్ న్యూస్:** ఎరువుల షాపుల డీలర్లు ఎరువుల ను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెం ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణయ్య అన్నారు.మండల పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లోని శ్రీరామాంజనేయ ట్రేడర్స్ ఎరువులు మరియు పురుగు మందుల షాపును బుధవారం విజి లెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడు లు నిర్వహించారు.ఈసందర్భంగా ఎరువులు షాపులోని స్టాకు రికా ర్డులు ఎరువుల నిల్వలను పరిశీ లించారు.అనంతరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రమణయ్య మాట్లాడుతూ రైతులకు ఎరువులను సకాలంలో అందజేయాలని పేర్కొ న్నారు. ఎరువుల షాపుల్లో ఎరు వులు నిల్వలు ఉంచుకుని రైతులకు ఇబ్బందులకు గురిచేసి విక్రయించని యెడల తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈదాడుల్లో వ్యవ సాయ శాఖ సహాయ సంచాలకులు చంద్రరావు,టెక్నికల్ ఏవో రవీంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి టి జోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

### పాలకొండ డీఎస్పీ రాంబాబు




**గుమ్మలక్ష్మీపురం, జూలై 16, మేజర్ న్యూస్:**పాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలపై అవగాహన పెంచుకోవాలని పాలకొండ డిఎస్పి ఎం.రాంబాబు సూచించారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో "సంకల్పం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని అలాగే సైబర్ క్రైమ్ గురించి కూడా క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ఇట్లాంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన ఉంటే వారి స్వగ్రామాలకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అవగాహన పెంచుతారని అన్నారు. అలాగే విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు సురక్షితంగా ఉండటానికి అవసరమైన జాగ్రత్తలు, చట్టపరమైన అంశాలు తెలుసుకోవాలన్నారు. పోలీస్ అధికారులతో ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే డిజిటల్ మోసాలు పై పిల్లలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉండే పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి పండించిన, అమ్మిన, తమ దృష్టికి తీసుకురావాలని లేని పక్షంలో మేము తెలియజేసిన కాల్ సెంటర్ నెంబర్లకు ఫోన్ చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి, కస్తూర్బా గాంధీ వైస్ ప్రిన్సిపాల్ రేణుక, ట్రైనింగ్ ఎస్సైలు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా సింగర్స్ ఫెస్ట్ ప్రపంచ రికార్డ్ ప్రోగ్రాంనకు దేవానంద్ ఎంపిక



**గుమ్మలక్ష్మీపురం, జూలై 16 (మేజర్ న్యూస్):** తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సింగర్స్ ఫెస్ట్ వరల్డ్ రికార్డ్స్ ప్రోగ్రాంకు గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పాలక దేవానంద్ ని యాంకర్ గా, గాయకునిగా,ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయన విలేక రులతో మాట్లాడుతూ.. ఇటువంటి మెగా కార్యక్రమంలో నన్ను ఎంపిక చే యడం, పాడుతా తీయగా విన్నర్ల తో కలిసి పాడే పాటలు పాడే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.టాలెంట్ ఎవడి సొత్తు కాదని, ఎవడి దగ్గర టాలెంట్ ఉంటే వాడు పైకి వస్తారని అన్నారు. మాస్టర్ ని ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు,మిత్రులు,బంధువులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి: ఐటీడీఏ పీవో

**సీతంపేట, జూలై 15, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అన్ని పాఠశాలల హెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్లు, పీడీలతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వచ్చే జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా మలేరియా జ్వరం వచ్చినట్టయితే వెంటనే సమీప ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. ఎక్కడైతే మలేరియా పాజిటివ్ వస్తుందో వెంటనే ఐటీడీఏ కార్యాలయానికి సమాచారం అందించాలని అన్నారు.ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఆర్వో ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు వేడి నీరు అందించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్లు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనా!?


### విలేకరుల సమావేశంలో ఎంపీపీ దీనమయ్య



**గుమ్మలక్ష్మీపురం, జూలై 16 (మేజర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏడాదిలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనా అని, తమ వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధికి తాము సిద్ధంగా ఉన్నామని ఎంపీపీ కే. దీనమయ్య, వైసిపి వివిధ కేడర్లకు చెందిన నాయకులు జి.గిరిబాబు, నిమ్మక గోపాల్, బోత్తాడ గౌరీ శంకర్రావు లు అన్నారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ... వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధిపై సాక్షాధారాలతో చర్చకు కూటమి నాయకులు సిద్ధంగా ఉన్నారా అంటూ వైసీపీ శ్రేణులు ప్రతి సవాల్ విసిరారు. ఇటీవల కూటమి నాయకులు మండంగి భూషణరావు తదితరులు వైసిపి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేశామంటూనే చేసిన అసత్య ప్రచారాలపై స్పందించిన వీరు మాట్లాడుతూ.. జనసేన కురుపాం నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేస్తున్న కడ్రక మల్లేశ్వరరావు తన స్వగ్రామం అయిన గుణద గ్రామానికి రోడ్డు నిర్మించాలని వేడుకోవడంతో ఆ గ్రామానికి పక్క బీటీ రోడ్డును పాముల పుష్ప శ్రీవాణి నిధులు మంజూరు చేసి రోడ్డును వేయించడం గుర్తు చేసుకోవాలని అన్నారు. అలాగే భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒకే ఒక్క వైద్యాధికారి, ఇద్దరూ స్టాఫ్ నర్స్ లతో విధులు నిర్వహిస్తుండగా అప్పటి డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి ప్రత్యేక చొరవతో దాదాపు 9 మంది వైద్యులతో పాటు 12 మంది స్టాఫ్ నర్స్ ల నియామకం జరిగిందని, అంతేకాకుండా 20 పడకల ఆసుపత్రిని 50 పడకలు ఆపై 100 పడకల ఆసుపత్రిగా వున్నతీకరణ చేస్తూ ప్రారంభించిన నూతన భవన నిర్మాణ పనులు కూడా 70% జరగాయన్నారు. ఇది కాదా అభివృద్ధి అనే ప్రశ్నించారు. అలాగే గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందించాలన్న సదుద్దేశంతో కురుపాము నియోజకవర్గంలో గిరిజన ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం జరిగేందుకు దాదాపు 150 కోట్లు రూపాయలను మంజూరు చేసి ఎంతో కృషి చేశారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో పనులు ప్రారంభమై ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన దొంగిరికేక్కువ, కోనగూడ, కానసింగి, సదునుగుడ తదితర గ్రామాల రోడ్లను మాత్రమే అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ప్రారంభించారే తప్ప కూటమి పాలనలో మంజూరై చేపట్టిన పనులు అవి ఎట్టి పరిస్థితుల్లోనూ కావని గుర్తించాలన్నారు. అలాగే ఏడాదిపాలనలో గోవులు లేకుండానే గోసాలల పేరుతో గెస్ట్ హౌస్లు, విశ్రాంతి భవనాలు కట్టుకున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధికి మాత్రం చేసింది ఏమీ లేదని విమర్శించారు. అందుచేతనే అభివృద్ధిపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతోనే సుపరిపాలన పేరుతో గ్రామాలకు వెళుతున్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గ్రామాలలో అన్ని ఇళ్లకు వెళ్లకుండా కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఇళ్లకు మాత్రమే వెళ్లి వెనుతిరుగుతున్నారని ఆరోపించారు. తమ వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిపై తమ నాయకురాలు పై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత దూషణలకు దిగితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కూటమి నాయకులకు ఇంకా ఏమైనా డౌట్స్ ఉంటే బహిరంగంగా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధి చిట్టాను తాము చూపెడతామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిమ్మక లక్ష్మణరావు, ఎల్విన్ పేట, లక్కగూడ సర్పంచులు ఆర్. చైతన్య స్రవంతి,బి. సూర్యారావు, పార్టీ నాయకులు కే. వెంకట్రావు, నాగేశ్వరరావు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

# భూమిచ్చిన రైతుకి మొండి చేయి.... బినామీకి నిధులు జమ

### ముడుపులు చెల్లించినా ఫలితం లేదని బాధిత రైతు ఆందోళన



చీపురుపల్లి జూలై 16 మేజర్ న్యూస్: గత వైసీపీ ప్రభుత్వం హయంలో నిర్మించిన జగనన్న కాలనీ ఇప్పుడిప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ నిర్మాణం కోసం అప్పటి అధికారులు తనను నమ్మబలికి తన అధీనంలో ఉన్న సుమారు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వ ధర ప్రకారం తీసుకున్న అధికారులు నమ్మించి నిలువునా తనను ముంచేశారని పట్టణంలోని వంగపల్లి పేట గ్రామానికి చెందిన సాగి నారాయణ రాజు అనే రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండురోజుల క్రితం చీపురుపల్లి సమీపంలో సంగోరు మెట్ట వద్ద జగనన్న కాలనీ రోడ్డు వివాదానికి సంబంధించి వాస్తవ విషయాలను ఆయన విలేకరులకు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక నాయకులు సైతం జగనన్న కాలనీకి సంబంధించి నిర్మాణాలు చేపట్టాలని, తన వద్ద గల సుమారు 4 ఎకరాల భూమిని జగనన్న కాలనీకి ఇవ్వాలంటూ తనను కోరారని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు తన భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తనకు కొంత మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. తన పేరుతో ప్రస్తుత వివాదంలో ఉన్న రహదారి సంబంధించి భూమిని ఇతరుల పేరుతో ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసి రెవెన్యూ అధికారులు ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి సుమారు రూ.20 లక్షలను చెల్లించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా విషయాన్ని తెలుసుకున్న తాను అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా స్థానిక నాయకులను ఆశ్రయించినట్టు తెలిపారు. 2019లో సుమారు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వానికి జగనన్న కాలనీల నిర్మాణం కోసం అప్పగించిన తనకు అధికారులు పాలకులు, అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే తన భూమిని అప్పగించినప్పటికీ ప్రస్తుతం వివాదంలో నెలకొన్న రహదారికి సంబంధించి తన పేరుతో ఉన్న భూమికి సంబంధించి వేరొకరు పేరుతో సుమారు రూ.20 లక్షలు చెల్లించి అధికారులు చేతులు దులుపుకోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు జిల్లా, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదన్నారు. సుమారు నాలుగు ఎకరాల భూమిని జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం అప్పజెప్పిన సమయంలో ప్రభుత్వం తనకు విడుదల చేసిన నిధులనుండి చీపురుపల్లి మండల రెవెన్యూ అధికారులకు క్రింది స్థాయి అధికారులకు వేలాది రూపాయల ముడుపులు చెల్లించినప్పటికీ తనకు న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జగనన్న కాలనీ రహదారి వివాదానికి సంబంధించి నిర్మాణం జరుగుతున్న సమయంలోనే అప్పటి పార్లమెంటు సభ్యులు బెల్లం చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. తన పేరుతో ఉన్న భూమి పై మరో వ్యక్తి పేరుతో సుమారు రూ.20 లక్షలు ఎలా చెల్లిస్తారని దీనిపైన ఉన్నత అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ ఘటనలో రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు కోరారు చేశారు .చీపురుపల్లి పట్టణ పరిధిలో జి అగ్రహారం సర్వే నెంబరు 102 లో సుమారు 70 సెంట్లు భూమిపైన వివాదం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు, పాలకులు దృష్టి సారించి తన పేరుతో మంజూరైన నిధులను రెవిన్యూ అధికారులు ఎవరికి అందజేశారో బయటకు తెలయజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. తనకు జరిగిన అన్యాయం పట్ల జిల్లాస్థాయి ఉన్నత అధికారులు దృష్టి సారించకపోతే రాష్ట్ర స్థాయిలో అధికారులకు ఫిర్యాదులు చేసి న్యాయస్థానాన్ని సంప్రదిస్తానని ఈ సందర్భంగా రాజు

## టీడీపీ వీడి వైసీపీలో చేరిన 70 కుటుంబాల



**బలిజిపేట జూలై 16 మేజర్ న్యూస్:** టిడిపి కూటమి ప్రభుత్వం పాలనలో విసిగి వేసారిన టిడిపి నాయకులు, కార్యకర్తలు వారి కుంటుంభాలు నేడు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జోగారావు సారథ్యంలో ఆరుకు ఎంపీ గుమ్మా తనూజారాణి సమక్షంలో వైసిపి పార్టీలో చేరడం జరిగింది. వివరాల్లోకి వెళితే బలిజిపేట మండలం, నారాన్నాయుడు వలస పంచాయతీ శ్రీరంగరాజపురం గ్రామం నుంచి 70 టిడిపి కుటుంబాలు ఎంపీ చేతులు మీదుగా పార్టీ కండువాలు వేసుకుని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారందరికీ పార్టీలోకి సాదరంగా ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారిలో ప్రథమంగా నాయకులు పడాల త్రినాథ, ఎన్ చిన్నారావు, ఏ అప్పల నాయుడు, కే శివున్నారాయణ, పీ శివున్నారాయన, పీ గణపతిరావు, పీ తిరుపతిరావు, కే శ్రీనివాసరావు, పీ సూర్యనారాయణ, కే శంకరరావు, ఎన్ నారాయణరావు లతో పాటు గ్రామానికి చెందిన 70 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, ఎంపీపీ, జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖద్వారం ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



**గరుగుబిల్లి, జూలై 16, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వలస గ్రామంలో నూతనంగా నిర్మిం చిన ముఖద్వారము ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ను గుంట్రెడ్డి సత్యనారాయణ, మర్రాపు మహేష్ ,తదితరులు ఆహ్వానించారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ ను కలిసి ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కోరారు. రావివలస గ్రామం ప్రారంభంలో ముఖద్వారమును గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గుంట్రెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. ఈమేరకు ముఖ ద్వారం నిర్మా ణం పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవ కార్య క్రమానికి హాజరు కావాలని కోరుతూ గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు, మర్రాపు మహేష్, తదితరులు ఆహ్వానించారు.

## సచివాలయం సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జూలై 16, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గార్బేజ్ డంప్ సైట్లను గుర్తించి వాటిని 24 గంటల్లో క్లియర్ చేయించాలని మరియు గార్బేజ్ డంప్ సైట్లను 24 గంటల లోగా క్లియర్ చేయిస్తామని బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సచివాలయం సిబ్బంది తో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చెత్తను శాగ్రిగేషన్ చేయించడం కచ్చితంగా జరగాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న హీప్స్ ను ఎప్పటికప్పుడు తొలగించి కాలువలలో నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు. కరెంటు ట్రాన్స్ఫార్మర్ల వద్ద చెత్త వేయకుండా చూడాలని, మరియు ఎప్పటికప్పుడు క్లియర్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయాలి



**పార్వతీపురం, జూలై 16, మేజర్ న్యూస్ :** పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు క్రిష్ణపల్లిలో టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వయల్స్ ను పరిశీలించి ఉపయోగించిన తేదీలను నమోదు చేయాలన్నారు. ఎంతమందికి టీకాలు వేశారు,వారి గడువు తేదీలను పరిశీలించారు.పిల్లలకు సకాలంలో నిర్దేశించిన టీకాలను గడువు దాటక ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.టీకా వివరాలు యువిన్,ఆర్సిహెచ్ పోర్టల్స్ లో అదే రోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ బరువు,ఎత్తు,స్తితి అక్కడ ఉన్న పరికరాల ద్వారా గమనించి రికార్డులో నమోదు చేసిన వివరాలతో పరిశీలించారు.పోషకాహార లోపంతో గుర్తించిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్ఆర్సి లో చేర్చాలని సూచించారు.కేంద్రంలో పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ డా కౌశిక్, డెమో సన్యాసిరావు,వైద్య సిబ్బంది శిరీష,నిర్మల,అంగన్వాడీ సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరో 8 రోజుల్లో పదవీ విరమణ .. ఇంతలోనే ఏసీబీకి చిక్కిన కమీషన్‌ల కమిషనర్

### పనికో రేటు ఫిక్స్ చేసిన నల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ తారకనాథ్

### కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు తీర్మానం చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోని వైనం



**నెల్లిమర్ల, జూలై 16, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా నెల్లిమర్లలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. పదవీ విరమణకు మరో 8 రోజులు ఉండగా, నగర పంచాయతీ కమిషనర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న నెల్లిమర్ల నగర పంచాయతీకి పదోన్నతిపై కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తారక్‌నాథ్ ఈ నెల 23వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. అయితే, కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి లంచం ఇస్తేనే పని చేస్తాననే నిబంధన పెట్టుకున్నట్లు తెలుస్తోంది. పనికి ఒక రేటు నిర్ణయించారు. ఇంటి నిర్మాణ అనుమతులకు రూ.20 వేలు, పన్ను విలువ తగ్గింపునకు రూ.5 వేలు, సిబ్బంది సెలవుకు రూ.3 వేలు ఇలా ఏదో ఒక రూపంలో లంచం ఇస్తేనే ఆయన పని చేసేవారు. కమిషనర్ తీరుపై మూడు నెలల్లో అనేక ఆరోపణలు వచ్చాయి.ఆయన పనితీరును నిరసిస్తూ ఏకంగా కౌన్సిల్ సమావేశంలోనే 16 మంది కౌన్సిలర్లు ఆయన్ను విధుల నుంచి తొలగించాలని తీర్మానం కూడా చేశారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కమిషనర్ తన పద్ధతి మార్చుకోలేదు. ఇంటి నిర్మాణ ప్రణాళిక అనుమతి కోసం ఒక వ్యక్తి నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా, నిన్న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

## ఇంజనీరింగ్ కార్మికుల అర్ద నగ్న ప్రదర్శన



**పాలకొండ,జూలై 16, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు నాలుగు రోజు సమ్మె సందర్భంగా పాలకొండలో అర్ద నగ్న ప్రదర్శన సమ్మె శిబిరంలో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని పాలకులు చెప్పినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని చర్చలు పేరు మీద గత పది నెలల నుండి కాలయాపం జరుగుతుందని అందుకే జులై 12వ తేదీ అర్ధరాత్రి రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పాలకొండ లో ఇంజనీరింగ్ విభాగ కార్మికులు సమ్మె నాలుగు రోజుకు చేరుకుంది షరతులు లేకుండా తల్లికి వందనం తో పాటు కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలన్నారు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని పెంపు క్యాటగిరి నిర్ణయ విషయంలో కూడా జరిగిన పొరపాట్లు సరిదిద్దామన్నారు గత 17 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు జీవోలు ఇవ్వాలని అమలు సంబంధిత మంత్రి కార్మిక సంఘాలతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమ్మె విరమించేలా చూడాలన్నారు ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్షణమే మున్సిపల్ కార్మికుల పరిష్కారం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియుఈ పాలకొండ కమిటీ డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు తోపాటు శిబిరంలో అర్థనగ్న ప్రదర్శన కార్యక్రమంలో వై హరిబాబు, పి సాయి ,ఎస్ బాబూరావు, టి వెంకటరమణ, ఐ రాజు, టి ఈశ్వర్ కుమార్, ఎస్ మహేష్ పి సాయి , ,జి నారాయణ బి సురేష్ ఎస్ అరవిందు పి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి: ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, జూలై 16, మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులను ఈ నెల 9 వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగినది. ఇంతవరకు బొబ్బిలి మండలం లో ఉన్న బూత్ స్థాయి అధికారులు అందరికీ నాలుగు దినములలో 202 మందికి శిక్షణ తరగతులు ఇప్పటికే పూర్తి చేయడమైనది. ఇందులో భాగంగా ఐదవ రోజు అయిన బుధవారం పోలింగ్ కేంద్రం నెంబరు 203 నుండి 252 వరకు ఉన్న తెర్లాం మండలం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అందరు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన వాటర్ల దగ్గర నుండి ఫారం 6 క్లైములను సేకరించవలెను. అదేవిధంగా చనిపోయిన మరియు శాశ్వత బదిలీలు ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వాటర్లను వాటర్ జాబితా నుండి తొలగించుటకు ఫారం 7 ద్వారా చర్యలు చేపట్టిన చేపట్టవలెను. మరియు జాబితాలో ఉన్న వివరాల్లో తప్పులు ఉన్న ఎడల సవరణలు చేయుటకు ఫారం 8 ద్వారా సవరణ చేయవలెనని మరియు ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయడమైనది. అదేవిధంగా బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ ఉద్యోగం పట్ల చాలా బాధ్యతయుతంగా వ్యవహరించాలని అదేవిధంగా ఓటర్ల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని కోరడమైనది. త్వరలో జరగబోవు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం సజావుగా జరిగేటట్టు చూడవలసిందిగా కోరడమైనది. భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సమయస్ఫూర్తితో ఉద్యోగం చేయాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు హితవు చేయడమైనది. బొబ్బిలి, తెర్లాం మండలం తహసిల్దార్, శ్రీ జీ. హేమంత్ కుమార్ మరియు బొబ్బిలి నియోజకవర్గ ఎన్నికల ఉప తహసిల్దార్ శ్రీ బలివాడ గౌరీశంకరరావు, శ్రీ రాజేష్ , ఇతర ఎన్నికల సిబ్బంది మరియు తెర్లాం మండలం యొక్క బూత్ స్థాయి అధికారులు పాల్గొనడమైనది.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ : శంబంగి



**రామభద్రపురం జూలై 16 (మేజర్ న్యూస్):** చంద్రబాబు ష్యూరిటీ అంటేనే మోసం గ్యారంటీ అని,చంద్రబాబు మ్యానిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొబ్బిలి మాజీ శాసనసభ్యుడు శంబంగి వెంకట చినప్పలనాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలకు ష్యూరిటీ ఉండదని ప్రజలను మోసం చేయడానికి గ్యారంటీ ఉంటుందని అన్నారు.అయన మోసపూరిత హామీలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువయ్యేలా ప్రతీ కార్యకర్త పని చేయాలని తెలిపారు.ఎన్నికల ముందు బూటకపు హామీలతో పొందుపర్చిన మేనిఫెస్టోను రీకాల్ చేయాలనే కార్యక్రమం చేపట్టామని ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు బెల్లాన ప్రసాద్,పెంకి శేఖర్, బాబు మాజీ పిఏసియస్ ఛైర్మన్ కిర్ల చంద్రశేఖర్,రాయలు,దర్రు పైడిరాజు,కనిమెరక అప్పారావు, గొట్టపు పైడిపునాయుడుతవుడు మండల సన్యాసిరావు,మీసాల రామారావు,వర్రి శివుడు,కోట అప్పలనాయుడు వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పెంట గ్రామంలో
## పొలం పిలుస్తుంది కార్యక్రమం




**బొబ్బిలి, జూలై 16, మేజర్ న్యూస్:** నానో ఎరువులు వాడకం ద్వారా- రసాయన ఎరువులు పై భారం తగ్గించవచ్చుని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ మేరకు పెంట గ్రామంలో పొలం పిలిచింది కార్యక్రమం నిర్వహిస్తూ ప్రస్తుత సీజన్లో వరి మొక్కజొన్న మరి చెరుకు పంటలలో కాలానుగుణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఎరువులు యజమాన్యం కలుపు యజమాన్యంపై రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. ఒక ఎకరానికి వారికి దమ్ములో ఒక బస్తా డి ఏ పి 30 కేజీల యూరియా వాడాలి. అదేవిధంగా రసాయన ఎరువులు వాడకం కేవలం మట్టి నమూనా పరీక్ష ఫలితాలు ఆధారంగా మాత్రమే వాడాలి అని, అవసరానికి మించి వాడినచో దుష్ప్రభావాలు తప్ప ఉపయోగం తక్కువ అదేవిధంగా ప్రస్తుత రసాయన ఎరువులు స్థానంలో నానో యూరియా మరియు నానో డిఏపి వంటి ద్రవరూప రసాయన ఎరువులను తప్పనిసరిగా ఒకసారి పంట కాలములో వాడుకున్నచో మంచి ఫలితం అదే విధంగా ఖర్చు తగ్గించుకోవచ్చుని రైతులకు సూచన చేస్తూ నాట్ల వేసే పొలంలో రైతులకు నాట్లు వేసినప్పుడు నారు కొనలు తుంచి వేసుకోవడం వలన ప్రధానంగా మవ్వు పురుగు నివారణకు సహకరిస్తుందని చెప్పారు .ఈ విధానం రైతులందరూ పాటించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పెంట గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రావణి మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా నిర్వహించిన 'ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం-2025'



**రామభద్రపురం, జూలై 16, మేజర్ న్యూస్:** స్థానికం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ యువ నైపుణ్య దినోత్సవం -2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు మాట్లాడుతూ"ప్రతి ఒక్కరిలోనూ ఒక నైపుణ్యం దాగుంటుందని, దానిని వెలికి తీయాలని "అన్నారు. సాంకేతిక రంగంలో "విప్లవాత్మకమైన మార్పులను మనం స్వాగతించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు జరిగిందని ఐ.టి. ఇన్స్ట్రక్టర్ కిరణ్ కుమార్, ఆటోమోటివ్ ఇన్స్ట్రక్టర్ ప్రమీలలు తెలిపారు.ఈ సందర్భంలో విద్యార్థులకు, క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతి పంపిణీ చేశారు. డ్రాయింగ్, క్విజ్ పోటీలలో రేవంత్, రామ్ చరణ్, పావనీలకు ఆటోమోటివ్ రంగానికి సంబంధించిన పోటీలలో వీరు గెలుపొందారు. ఐటీ రంగానికి సంబంధించిన పోటీలలో డ్రాయింగ్ విభాగంలో ఎం.శ్రీను, కే.జానకేశ్వరి, వీ.హాసిని లకు బహుమతి పంపిణీ జరిగింది. క్విజ్ పోటీల్లో గోపిక శ్రీవల్లి అండ్ టీం బహుమతిని గెలుచుకున్నారు.సీనియర్ టీచర్లు కె.దాలినాయుడు,( దమయంతి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**బాడంగి, జూలై 16, మేజర్ న్యూస్:** బాడంగి మండల కేంద్రానికి సమీపంలో గల పాత విమానాశ్రయం రన్వే పై బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, మృతుడు సుమారుగా 50 నుండి 55 సంవత్సరాల వయస్సు గలవాడిగా అనుమానిస్తున్నారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా కుళ్లిపోయినదిగా, మాంత్రికంగా కపాలం కూడా బయటకు వచ్చి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న వెంటనే బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి, బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు.మృతుడు యాచక వృత్తితో జీవిస్తూ, ఘటనా స్థలం నిర్మానుష్య ప్రాంతం కావడంతో ఎలాంటి సహాయం లేక వడదెబ్బ వల్ల మృతిచెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.ఈ మేరకు వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సై తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## అమ్మవారి ఆదాయం రూ.2.47 లక్షలు



**చీపురుపల్లి జూలై 16 మేజర్ న్యూస్:** చీపురుపల్లి గ్రామదేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆదాయం రూ.2.47 లక్షలు వచ్చినట్టు దేవస్థానం ఈవో బి శ్రీనివాస్ తెలిపారు. దేవస్థానం హుండీలను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీల లెక్కింపు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు జి శ్యామ్ ప్రసాద్ సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించగా ఏప్రిల్ 28 నుంచి ఇప్పటి వరకు రూ. 2,47,455 లు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, సభ్యులు లెంక చిన్నారావు, ప్రభుత్వ సిబ్బంది ఎం సరస్వతీ, భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంకర జాతి పశువులకు ఉచిత థైలీరియా వ్యాధి నివారణ టీకాలు



**సబ్బవరం, జులై 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో గల పశు వైద్యశాలపరిధిలోనిఅన్నిగ్రామాల్లో3 నెలలు వయసు దాటినసంకరజాతిపశువులన్నిటికీ ఉచితంగా థైలీరియా వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు సబ్బవరం ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.కె. ఉషాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అంతకాపల్లి, బోదువలస గ్రామాల్లో టీకాల కార్యక్రమం నిర్వహించి 185 సంకర జాతి పశువులకు టీకాలు వేయడం జరిగింది.సబ్బవరం ఏరియా పశు వైద్యశాలపరిధిలో6000 డోసులు అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు అందరూ తమ వద్ద ఉన్న 3 నెలలు దాటిన ఆడ మరియు మగ సంకరజాతి పశువులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా 850/- రూపాయలు విలువ చేసే టీకాఉచితంగాఇస్తుందన్నారు.వ్యాధి కారకాలు - లక్షణాలుథైలీరియా వ్యాధి సంకర జాతి పశువులలో గోమారు, పిరుదులు కుట్టడం వలన వస్తుంది.

విపరీతమైన జ్వరం, సరిగా మేత మేయక పోవడం,దవడ కింద గగ్గలు వాపు, నీరసించిపోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం వంటి లక్షణాలు వ్యాధిసోకిన పశువుల్లో కనిపిస్తాయి.

ఈ వ్యాధి వలన చూడి కట్టిన పశువులలో గర్భస్రావం జరగవచ్చు. ఈ వ్యాధి సోకిన పశువులలో 90 శాతం పశువులువైద్యంఅందించినప్పటికిమృత్యువాతపడతాయని కావున రైతులందరూ ఈఅవకాశాన్నివినియోగించుకొని టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు.

## తన కాల అనంతరావు ఆధ్వర్యంలో శిరిడి సాయి యాత్ర



**అచ్యుతాపురం, జులై 16, మేజర్‌న్యూస్:** గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తనకాల అనంతరావు ఆధ్వర్యంలో శిరిడీ యాత్ర ను ప్రారంభిస్తున్నప్రముఖ వ్యాపారావేత్త శిలపరశెట్టి పరమేశ్వరరావు, షిరిడి సాయిబాబా దర్శనానికి సైకిల్ పై ప్రతి సంవత్సరం సాయిబాబాగా దర్శనానికి వెళ్తూ ఈ సంవత్సరం రైలులో,గ్రామంలో మహిళలను షిరిడీ యాత్రకు తీసుకువెళ్లడం జరుగుతుందని అనంతరావు అన్నారు, ఈ కార్యక్రమంలోశరగడం జగ్గారావు,ఆదారి శివ అప్పలనాయుడు, ఆదారి హరినాథ్, బీశెట్టి అప్పల నాయుడు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పైడితల్లమ్మ ఆశీస్సులు తీసుకున్న ధర్మశ్రీ దంపతులు



**అచ్యుతాపురం, జులై 16, మేజర్‌న్యూస్:** బుధవారం మామిడివాడలో నిలిచి ఉన్న శ్రీ పైడితల్లమ్మ అమ్మవారిని నూతనంగా ఎన్నికైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కరణం ధర్మశ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సియాద్రి బుజ్జి, అచ్యుతాపురం మండల యువజన అధ్యక్షుడు కారుకుండి గంగులీ శ్రీను రాంపల్లి యువజన అధ్యక్షులు దూల వెంకీ పాల్గొన్నారు. నేతల రాకతో ఆలయ పరిసరాల్లో ఉత్సాహం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## చెట్ల కింద కొనసాగుతున్న పిడింపాలెం పాఠశాల



**రావికమతం, జులై 16, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ పిడింపాలెంలో చెట్ల కింద కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలను డిప్యూటీ ఎంఈఓ సీతారామస్వామి సందర్శించారు. సొంత భవనం లేక చెట్ల కింద పాఠశాల కొనసాగిస్తున్నామని ఉపాధ్యాయుడు తెలిపారు. 14 మంది విద్యార్థులను ఈ ఈ పాఠశాల కు స్వచ్ఛంద సేవ సంస్థ నిర్మించిన రేకులు షెడ్ లో కొంతకాలం పాఠశాలను నిర్వహించారు షెడ్ శిథిలావస్థకు చేరుకోవడంతో చేరుకోవడంతో ప్రస్తుతం చెట్ల కిందనే తరగతులు కొనసాగిస్తుమని ఉపాధ్యాయుడు తెలిపారు. వర్షం కురిస్తే పాఠశాలకు సెలవు ఇవ్వక తప్పలేదని గ్రామస్తులు తెలిపారు. తక్షణం ఈ పాఠశాలకు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని డిప్యూటీ ఎండిఓ స్వామి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**: ఇన్స్పెక్టర్, శ్రీ రామచంద్ర రావు**




**సబ్బవరం, జులై 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి వారి ఆధ్వర్యంలో , బుధవారం సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్, రామచంద్ర రావు . విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రేమిస్తూ, సమాజ హితాన్ని కోరే ప్రతి కార్యక్రమంలోపాలుపంచుకోవాలని, మాదకద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తద్వారాఆరోగ్యంభారతదేశాన్ని నిర్మించాలని, ఈ సందర్భంగా విద్యార్థులను చైతన్యపరిచే అనేక అంశాలను సోదాహరణగా వివరిస్తూ, ట్రక్స్ మరియు రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ చట్టాల పైన, అవగాహన కలిగించడంజరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు అధ్యాపకులు, సిఐ గారిని సత్కరిస్తూ, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శంకర్ , శ్రీ డాక్టర్. సత్యనారాయణ , డాక్టర్ రతన్ ప్రకాష్ , శ్రీ ఎంవి రామకృష్ణ , జాతీయ సేవా సమితి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడక గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబానికి అండగా ఉంటాం



**అచ్యుతాపురం, జులై 16, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామానికి చెందిన మత్స్యకార సోదరుడు సముద్ర చేపకు చిక్కుకొని విచిత్రమైన మరణం పొందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 34 గ్రామాలకు చెందిన శ్రీనివాస వాడబలిజ సంఘ సభ్యులు మరణించిన చోడిపిల్లి యర్రయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక భృతి అందించి, కుటుంబానికి అండగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చొక్కా అప్పారావు గారు,పిరాది చంటిబాబు,యజ్జల రాజు,గరికిన సింహాద్రి, పూడిమడక మత్స్యకార నాయకులు ఉమ్మిడి అప్పారావు, ఒరుపుల జై శంకర్,గోసల రమణ గారు, చేపల దేవుడు గారు,యజ్జల మంబిల్లి,నాగేశ్వరావు,యజ్జల నాగరాజు,చోడిపిల్ల అన్నవరం, వంక కృష్ణ, ఒరుపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ మోక్షిత్‌కి స్టేట్ బాక్సింగ్‌లో బ్రాంజ్ మెడల్



**నర్సీపట్నం, జులై 16, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో నర్సీపట్నం నారాయణ స్కూల్ విద్యార్థి మోక్షిత్ కు బాక్సింగ్ లో బ్రాంచ్ మెడల్ సాధించినందుకు నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి. వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు సిబ్బంది అభినందించారు. ఈనెల 12 మరియు 13 వ తేదీలలో విశాఖ రైల్వే స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ బాక్సింగ్ టోర్నమెంట్ లో కాంస్య పతకం బ్రాంజ్ మెడల్ సాధించిన. కుంచె మోక్షిత్ నారాయణ స్కూల్ నర్సీపట్నం లో చదువుతున్నాడని వీరిని స్కూల్ ప్రిన్సిపాల్ రెడ్డి.శ్రీరామమూర్తి వైస్ ప్రిన్సిపాల్ అల్లు నాగేశ్వరరావు తెలిపారు. కుంచె మోక్షిత్ లీ 67 కేజీ ల విభాగంలో పాల్గొనారని తెలిపారు

## హై వోల్టేజ్‌తో మేడివాడలో విద్యుత్ ఉపకరణాలు దగ్ధం

**రావికమతం, జులై 16, మేజర్‌న్యూస్:** హై వోల్టేజ్ విద్యుత్ సరఫరా వలన మంగళవారం రాత్రి 100 గృహాలకు పైగా వినియోగంలో ఉన్న విద్యుత్తు ఉపకరణాలు దగ్ధమయ్యాయి. తాతయ్య ఆలయం వద్ద విద్యుత్ తీగలపై కొబ్బరి మట్ట పడడంతో ఎస్ ఎస్ వన్ ట్రాన్స్ఫార్మర్ న్యూట్రల్ వైర్ తెగిపోయింది. ఫలితంగా హై వోల్టేజ్ సరఫరా కావడంతో ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగం, పరిసరాలలో ఉన్న గృహాలు, రైస్ మిల్లు చుట్టుపక్కల ఉన్న ఇళ్ల లో బల్బులు టీవీలు ఫ్రిజ్ లు కాలిపోయాయని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాన్ని గుర్తించిన విద్యుత్ సిబ్బంది తిరిగి న్యూట్రల్ వైర్ కలపడంతో యదవిధిగా విద్యుత్ సరఫరా అయింది.

# బాబు మోసాలను గ్రామాల్లో ప్రజలకు వివరిద్దాం

- అచ్చన్నాయుడు అబద్ధహామీలను మోసాలను ప్రజలకు తెలియజేద్దాం
- ప్రజల పక్షాన పోరాడుదాం
- 21 నుంచి గ్రామాల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ
- నందిగాం మండల కార్యకర్తల సమావేశంలో... పేరాడ తిలక్



**నందిగాం, జూలై 16, మేజర్‌న్యూస్:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్త ముందడుగు వేయాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్‌లి పిలుపునిచ్చారు. నందిగాంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన మంగళవారం జరిగిన నందిగాం మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 21వ తేదీ నుంచి బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నాయకులంతా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల సమయంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల వల్ల మోసపోయి నష్టపోయిన మహిళలు, రైతులు, ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు చేస్తున్న అరాచకాలు, వైసిపి కార్యకర్తలపై అణచివేత కార్యక్రమాలు పై తిలక్ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి యర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమరె ఫాల్గుణ రావు, వైయస్సార్ సిపి నాయకులు పోలాకి మోహన్ రావు, జడ్యాడ జయరాం, చిన్ని జోగారావు యాదవ్, కనితి నారాయణమూర్తి, అంబోడి విష్ణు, తమిరె రాజు, కింతల శేషగిరి, రేగల కూర్మారావు, పూడి ఆశారాణి, బొమ్మాలి గున్నయ్య, పేరాడ రమేష్, పిన్నింటి జయరాం, బొడ్డపాటి తిరుపతిరావు,నందిగాం శ్యామసుందర రావు, రోణంకి ధర్మారావు, రోణంకి బాబురావు, నడిమింటి రామమూర్తి,సర్లాన బైరాగి, అక్కురాడ లోకనాథం,దీర్ఘాసి కృష్ణారావు, బార్నాన బాబూరావు, కొల్లి శ్రీరాములు, బార్నాన బాలకృష్ణ, పళ్ళ అప్పారావు, నడుపూరు పాపారావు, శంభాన దానయ్య, కవిటి ఎర్రన్న, బొంగి హనుమంతురావు, తమరె దేవేంద్రరావు, పొందల లచ్చయ్య, పైల కరుణాకర్,కోనారి రామారావు, కంచరాన శ్రీధర్, రత్నాల చిట్టిబాబు, జీరు లక్ష్మణ్ రెడ్డి, నందిగాం మహేష్,మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు

# "సుపరిపాలనే" కూటమి ప్రభుత్వ ధ్యేయం

- శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూలై 16, మేజర్‌న్యూస్:** సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా నగర కార్పొరేషన్ పరిధి హయాతి నగరం 43, 44, 45 వార్డులలో ప్రతీ ఇంటికీ వెళ్లి, సమస్యలను తెలుసుకుంటూ, సత్వరమే కొన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్న ఎమ్మెల్యే గొండు. శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అడుగడుగునా నీరాజనం పడుతున్న ప్రజానీకానికి కృతజ్ఞతలని, ప్రతీ పౌరుని సమస్యా తీర్చాలనే ముందుకువెళ్తున్నానని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తగ్గేదేలేదని, అవన్నీ నాకు అనవసరమైన ప్రక్రియ అని, అస్సలు పట్టించుకోనని, ప్రజా పరిపాలనకు కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మాతోపాటు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజాదర్బార్ లో వినతులు, సుపరిపాలన తొలి అడుగులో సమస్యలు పరిష్కారమే నా ముందున్న సవాలన్నారు. ఏడాది పాలనలో అభివృద్ధిని వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బావితర నేత నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధి హయాతి నగరం వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందేలాచర్యలు చేపడుతున్నామని, అధికారం చేపట్టిన ఏడాదిలోనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్ష బృందం, హయాతి నగర వార్డు ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు వరం




**చింతపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు వరమని వ్యవసాయ శాఖ సహా సంచాలకులు బీ వీ తిరుమల రావు అన్నారు.చౌడుపల్లి పంచాయ తీ గాడిదలమెట్ట గ్రామంలో బుధ వారం మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విధానాలపై రైతులకు పలు సూచనలు చేశారు. వరి , నర్సరీ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, పొలం గట్ల పై కంది విత్తనాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనా లపై అవ గాహన కల్పించారు. అదే క్రమంలో వేరుశనగ పంటలో జిప్సం ఎకరానికి 200 కేజీలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వీ హెచ్ ఏ రాజు, రైతులు పాల్గొన్నారు.

# మర్లపాడులో పొలం పిలుస్తుంది



**నందిగాం, జూలై 16, మేజర్‌న్యూస్:** వరిలో యాజమాన్య పద్ధతులను పాటించాలని కలుపు మొక్కలను తొందరగా తీసేయాలని తద్వారా అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పొయ్యిల శ్రీకాంత్ వర్మ అన్నారు,. రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండలంలో మర్లపాడు, పెద్దబానాపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

# రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీవేడుక..




**నరసన్నపేట, జూలై 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట వీధిలోని రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నరసన్నపేట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి.ఐ, ఎస్. వి. రమణమూర్తి హాజరయ్యారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, నాయకత్వంతో ఆదర్శవంతమైన జీవితం అలవాడుతుందని సిఐ అన్నారు. విద్యార్థి నాయకులకు నాయకత్వ బ్యాడ్జీలను అందించారు.నాయకత్వ ప్రాముఖ్యతను, నాయకత్వ లక్షణాలను, నాయకత్వ విశిష్టతను ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవరావు విద్యార్ధులకు తెలియజేశారు.

రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ యం.యెస్.మణి విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి,అంకితభావం మరియు శ్రేష్టత,నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నార్త్ఆంధ్ర జోనల్ ఇంఛార్జ్ యెన్ .వెంకటేష్ కార్యక్రమములో పాల్గొని నూతనంగా నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలోక్రమశిక్షణను,నైతిక విలువలను,బాధ్యతను పెంపొందింపజేయాలని అన్నారు.కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవ రావు,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 17 జూలై 2025

# మట్టవానిపాలెం ఫిడర్‌లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేత



**రావికమతం, జూలై 16 ,మేజర్‌న్యూస్:** రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో మట్టవానిపాలెం ఫీడర్ లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఈపీడీసీఎల్ నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపారు . ఈ గ్రామాల పరిధిలో విద్యుత్ తీగలపై వాలిపోయిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు శు క్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా దాసరయ్యపాలెం, మట్టవానిపాలెం, గుడివాడ గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# యంత్రాల ద్వారా నాట్లు వేస్తే రైతుకు ఎంతో ఉపయోగం

**– మండల వ్యవసాయాధికారిణి ఎల్.వై కాంతమ్మ**



**దేవరాపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** యంత్రాల ద్వారా నాట్లు వస్తే రైతుకు ఎంతో ఉపయోగ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ అన్నారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలోని కసింకోట శంకర్, చిత్రాడ జగదీశ్వరరావు రైతుల పొలంలో బుధవారం వరి నాట్లు వేసే యంత్రం ద్వారా ఉడుపు (నాట్లు) వేయించారు. అదేవిధంగా మండలంలో కొత్తగా జాయిన్ అయిన గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. యంత్రం ద్వారా నాట్లు వేస్తే మొక్కలు ఒక క్రమ పద్ధతిలో లైన్ గా రావడం వల్ల గాలి వెలుతురు తగిలి మొక్కలు బాగా పెరగడానికి, కొన్ని తెగులు బారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే బోయిలకింతాడ, పెదనందిపల్లి, వేచలం, మామిడిపల్లి, ఏ. కొత్తపల్లి, గ్రామాల్లో 150 ఎకరాల్లో ఈ యంత్రం ద్వారా నాట్లు వేయడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఒక ఎకరానికి నాట్లు వేసినందుకు రూ. 4500లు ఖర్చువుతుందని, యంత్రం ద్వారా రోజుకు 5,6 ఎకరాల వరకు నాట్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ములకలాపల్లి సహకార సంఘం చైర్మన్‌గా సన్యాసిరావు

**– నేడు బాధ్యతలు స్వీకరణ**



**దేవరాపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలపల్లి సహకార సంఘం చైర్మన్ గా చామంతుల సన్యాసిరావు(బాలు), నేడు అనగా గురువారం ఉదయం 9 గంటలకు పిఏసిఎస్ లో బాధ్యతలు స్వీకరించినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ స్థానాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వానికి, నాయకులకు, కార్యకర్తలకు బాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవరాపల్లి సహకార సంఘం చైర్మన్ గా పూడి సత్యారావు, కలిగోట్ల సంఘం చైర్మన్ గా దొగ్గ దేముడునాయుడు, ఎం అలమండ సహకార సంఘం చైర్మన్ గా గొర్లె గోవింద నియమితులైనట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల బిజెపి అధ్యక్షురాలుగా నాయుడమ్మ ఎన్నిక



**దేవరాపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా మారేపల్లికి చెందిన అవుగడ్డ నాయుడమ్మ (సత్యవేణి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పదవి కోసం మునుపెన్నడూ లేని. విధంగా ఆశావాహులు అధిక మవ్వడం ఆ పార్టీలో కొంత ఉత్కంఠకు దారి



తీసింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కో కన్వీనరు దొగ్గ ఈశ్వర ప్రసాద్, సీనియర్ నాయకులు భర్నికాన అప్పలకొండ కుమార్, గొర్లె సన్యాసి నాయుడు (ఫాస్ట్ ఫుడ్ నాయుడు) తదితరులు రెండు రోజుల (సోమ, మంగళ) పాటు పార్టీ శ్రేణులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఆశావాహలందరితో మాట్లాడి అసమ్మతికి తావులేకుండా అందరినీ బుజ్జగించారు. అందరినీ సమైక్యం చేసి ఒప్పించిన అనంతరం అందరి ఆమోదంతో నాయుడమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, జిల్లా కార్యవర్గంలోకి గంగాధర్ ను తీసుకున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు బుధవారం ఉదయం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళ్ల ప్రసాద్, విశ్వనాథం, కె.కోటపాడు మండల భాజపా అధ్యక్షురాలు పైలా అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడమ్మ మాట్లాడుతూ మండలంలో తమ పార్టీ నాయకుల సూచలు పాటిస్తూ పార్టీ బలోపేతంతో పాటు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# నేడు తారువలో వైఎస్సార్ సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం



**దేవరాపల్లి, జులై 16, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండల వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని తారువలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజర వుతారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని బాబురావు కోరారు.


# మధ్యవర్తిత్వం దేశం కోసం అనే నినాదంతో అవగాహన ర్యాలీ




**నర్సీపట్నం, జూలై 16, మేజర్‌న్యూస్:** జిల్లా కోర్టు ఆదేశాల మేరకు నర్సీపట్నంలో మధ్యవర్తిత్వం దేశం కోసం మీడియేషన్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా 90 రోజులు పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నంలో చేపట్టిన అవగాహన ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్ అడ్వకేట్ బృందం కలిసి ఒక కిలోమీటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగురు సభ్యులు గల అడ్వకేట్స్ బృందానికి మీడియేషన్ పై ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు తగాదాలలో ఉన్న కక్ష దారులకు మీడియేషన్ మధ్యవర్తిత్వ నిర్వహించి రాజీ పడేటట్లు చేయడానికి ప్రత్యేక శిక్షణను పొందిన అడ్వకేట్స్ బృందం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కోర్టు తగాదాలు ఉన్న కచ్చిదారులు గమనించాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్ట ప్రభాకర్. బార్ అసోసియేషన్ సభ్యులు. అడ్వకేట్స్ పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి మహిళలందరికీ ఉచిత బస్సు

**ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి**



**సబ్బవరం, జులై 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో సుపరిపాలన కు తొలి అడుగు, కార్యక్రమం ఆశకపల్లి, పెద్దగొల్లలపాలెం పంచాయతీల్లో డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ గండి బాబ్జి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంతో డోర్ టు డోర్ ఢిల్లీమహిళలతో సంక్షేమ పథకాలుఎలాఅందుతున్నాయని, అడగడం జరిగింది వాళ్ళందరూ ప్రభుత్వం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది, ఆగస్టు 15 నుండి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామని రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఏ లోటు లేకుండా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడుపుతున్నారని చెప్పడం జరిగింది, డోర్ టు డోర్ 100% పూర్తి చేసిన కార్యకర్తలకి గండి బాబ్జి సాల్వ కప్పి సన్మానించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి భరికాన సాయి నాధరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలు నాయుడు , గండి వంశీ దీప్, మాజీ సర్పంచ్ కర్ణం రామానాయుడు , చల్ల అప్పలనాయుడు, కర్రి బంగారు నాయుడు, ఈపు అప్పలరాజు, బొండా రాజు, కస్టర్ ఇంచార్జ్ దాసరి రమణ, కస్టర్ ఇంచార్జ్ రేసుపూడి రమణ, కస్టర్ ఇంచార్జ్ ఆకుల గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు బలిరెడ్డి అప్పారావు, టిడిపి అసుకపల్లి పార్టీ అధ్యక్షులు తలారి పెంటారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### తప్పులు లేని ఓటర్లు జాబితా తయారీ కోసమే

# బూత్ లెవెల్ ఆఫీసర్ శిక్షణ తరగతులు

**: రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష**




**శ్రీకాకుళం, జూలై 16, మేజర్‌న్యూస్:** తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ కోసమే బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం – ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు ఆరువ రోజు నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం 200 నుంచి 251 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమం రెవెన్యూ గెస్ట్ హౌస్ లో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్లు జాబితా పైన, క్లెయిమ్స్ పైన, బి ఎల్ ఓ అప్లికేషన్, ఈ సి ఐ వెబ్సైటు పై అవగాహనా శిక్షణా ఇవ్వడం నిర్వహించారు. అలాగే బూత్ లెవెల్ అధికారులకు ఆన్లైన్ లో ఈసీఐ వారి ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వే విధానం పై అవగాహనా నిర్వహించడం జరిగిందని, అలాగే సర్టిఫికెట్ లు ఇచ్చినట్లు చెప్పారు. ఈ శిక్షణలో తహసీల్దార్ ఎస్. గణపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, జి. కె. శ్రీనివాసరావు, బూత్ లెవెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మధ్యవర్తిత్వం సమస్య పరిష్కారానికి

## అత్యుత్తమ మార్గం

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా**




**శ్రీకాకుళం, జూలై 16, మేజర్‌న్యూస్:** కక్షిదారుల సమస్యలను స్వచ్ఛందంగా, త్వరితగతిన, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే శ్రేష్ఠ మార్గం మధ్యవర్తిత్వం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. న్యాయ వ్యవస్థపై భారం తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన "మధ్యవర్తిత్వంపై న్యాయ విజ్ఞాన సదస్సు"లో ఆయన ప్రసంగిస్తూ, ఇది పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ. దీనిలో న్యాయస్థానం జోక్యం లేకుండా కక్షిదారుల మధ్య ఒప్పందం కుదురుతుంది. మధ్యవర్తి సూచనలతో షరతులు రూపొందించి, స్పష్టమైన ఒప్పంద పత్రాన్ని తయారు చేస్తారు. ఇది ఆంతరంగికమైన, స్నేహపూర్వక పరిష్కార విధానమని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు భవనం నుండి డే అండ్ నైట్ కూడలి వరకు భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ విద్యార్థులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా మధ్యవర్తిత్వంపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సదస్సును న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. హరిబాబు నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం మధ్యవర్తిత్వానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు పి. భాస్కరరావు, సిహెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్.ఎం. ఫణికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. శివప్రసాద్, కార్యదర్శి పి. దామోదర్ రావు, న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అబద్ధపు హామీలతో

## అధికారంలోకి వచ్చిన బాబు



**మెలియాపుట్టి, జూలై 16, మేజర్‌న్యూస్:** ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ పాలనలో చంద్రబాబునాయుడ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో అన్నింటా వైఫల్యం చెందారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి ఆరోపించారు. మెలియాపుట్టి మండలం లోని ముకుందాపురం గిరిజన గ్రామంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .....గిరిజనులు రేషన్ కొరకు సుమారు 7 కిలోమీటర్లు నడిచి వెళ్లి తెచ్చుకుంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికి జగనన్న అందించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు "సూపర్ సిక్స్" వంటి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని, అయితే సంవత్సర కాలం గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని అన్నారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయితేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ రాణా ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ పోలాకి జయమునిరావు, పరశురాంపురం సర్పంచ్ సవర లీలారాణి, పడ్డ సర్పంచ్ రామచంద్ర మజ్జి, ఆం పురం సర్పంచ్ జమ్మయ్య, కో–ఆప్షన్ సభ్యుడు భాస్కర్దాస్, నాయకులు సవర భాస్కరరావు, సీయాకు రాజారావు, పరపటి యోగీశ్వరరావు, మణికంఠ, నక్కల కిరణ్ తదితరులు పాల్గొ న్నారు.

## మెలియాపుట్టిలో సుపరిపాలన



**మెలియాపుట్టి, జూలై 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నామని మెలియాపుట్టి మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకుని కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయనతోపాటు మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, దుక్క శంకర్ రెడ్డి ,చక్రి, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పోక్సో చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**చింతపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని చింతపల్లి ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్ర మ వసతి గృహ పాఠశాలలో మంచి స్పర్శ ,(గుడ్ టచ్) చెడు స్పర్శ( బ్యాడ్ టచ్), పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల విద్యార్థి నులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై అవ గాహన కలిగించడంతో పాటు విద్యలో ఏ విధంగా రాణించాలి, విద్య వలన కలిగే ఉపయో గాలు, చెడు మార్గాల వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బీ ఎస్ ఎన్ రాజు, వసతి గృహ అధికారిణి నూక రత్నం, ఉపాధ్యాయులు వరలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి



**అరకులోయ, జూలై 16, మేజర్‌న్యూస్:** మానవాళి మనుగడకు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ పేర్కొన్నారు.భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తల్లి పేరుతో జాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు.జాతీయ సేవా పథకం,బోటనీ విభాగం అధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్,వాలంటీర్లు, విద్యార్థులు కలిసి 50 జంబో నేరేడు మొక్కలు,10 పూల జాతి మొక్కలు నాటారు.ఈ జాతి మొక్కలను శృంగరపుకోట గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియె) వ్యవస్థాపకుడు డాక్టర్ బి. రామకృష్ణ ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కొండబాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి. నాగబాబు,వై.విజయలక్ష్మి,ఎం. అనితకుమారి,బోటని అధ్యాపకుడు బి.లచ్చన్న, అధ్యాపకులు ఎల్ఎంఎస్. గణేష్,ఎస్.రాజు,ఎస్. సోంబాబు,ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని అరికట్టేందుకు సమన్వయంతో పని చేయాలి

**జర్రెల పి. హెచ్. సి సందర్శించిన జిల్లా ప్రోగ్రాం మేనేజ్ మెంట్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్**



**చింతపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** క్షయ వ్యాధి ని అరికట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి (ఎన్. హెచ్ ఎం), జిల్లా కుష్టువ్యాధి, ఎయిడ్స్, టీ బీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ అన్నారు. మంగళ వారం గూడెం కొత్త వీధి మండలం జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి ని శతశాతం అరికట్టేందుకు సమన్వయం తో పనిచేసి నప్పుడే, సాధ్యపడుతుందని అన్నారు. క్షయ వ్యాధి తో బాధపడుతున్న రోగుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అదే క్రమంలో పూర్తి స్థాయిలో వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేయా లని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మికం గా సందర్శించి,పి. హెచ్. సి పరిధిలో ని క్షయ వ్యాధితో బాదపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ ను అడిగి తెలుసుకున్నారు. క్షయ రోగుల చికిత్స రికార్డులను, మందులను ఆయన పరిశీలించారు.. క్షయ వ్యాధి రోగులకు వైద్యాధికారి పర్యవేక్షణలో చికిత్స మందులు అందించాలని, సిబ్బంది కి సూచించారు అలాగే ప్రయోగ శాలలో ఔషధ పంపిణీ మరియు పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్ , ల్యాబ్ టెక్నీషియన్ లకు సూచించారు. ప్రతి కాంటాక్ట్ ను పరీక్షించి సరిగ్గా చికిత్స చేయాలన్నారు. మండల టీ బీ యూనిట్ ఎస్. టి. ఎస్. లు గుర్తించిన క్షయ రోగులను సందర్శించి, సకాలంలో మందులు పంపిణీ చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే ఆ టీ బీ యూనిట్ ఎం ఓ. టి.సి కి తెలియజేయాలని సూచించారు.అదేవిదంగా ప్రతి ఎప్ డి పి వైద్య . శిబిరాన్ని సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని ఆశా కార్యకర్తలతో నమూనాలను సేకరించాలని ఎస్ టి ఎస్ కు సూచించారు..ఈ కార్య క్రమం లో వైద్యాధికారి డాక్టర్ మణి దీప్ ,జి. కే వీధి టీ బీ యూనిట్ ఎస్ టి ఎస్ అశోక్ కుమార్ , ఎస్ టి ఎల్ ఎస్., ఏ. వి. రావు తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**డుంబ్రిగుడ, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలంలోని అడప వలస జిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రేమ బంధు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల వైస్ చైర్మన్ తులసి చేతులు మీదుగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచితంగా ప్రేమ బంధు సేవ స్వచ్ఛంద సంస్థ అందించిన ప్లేట్లను విద్యార్థులు భద్రపరచుకొని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. ఉచితంగా విద్యార్థులకు ప్రేమ బంధు సేవా సంస్థ ప్లేట్లు అందించడంతో ఆ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, ఏ ఎస్ ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు రాధాకృష్ణ, ఆ పాఠశాల టీచర్ రాంప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల సమస్య సుఖాంతం

- ఉద్యమాలకు సిద్ధపడేలోగా ఊరట.
- అడ్మిషన్ల ప్రక్రియకు వెబ్ ఆప్షన్ ప్రారంభం.
- విద్యార్థుల్లు ప్రవేశాలే తరువాయి..?




**చింతపల్లి, జూలై 16, మేజర్‌న్యూస్:** ఇటీవల చింతపల్లి సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళా శాల మూసి వేత ఉత్తర్వుల నేపద్యంలో చోటు చేసుకున్న పరిణామా లకు మంగళవారం తో తెర (ఫుల్ స్టాప్) పడింది. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కేంద్రంలో గత 14 ఏళ్లుగా చింతపల్లి కేంద్రంగా నిర్వహించబడుతున్న సేంద్రియ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను యధా విధిగా కొనసాగించేందుకు ప్రభుత్వం, అలాగే ఆశాఖ ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయంతో ఆందోళనలకు తెర (ఫుల్ స్టాప్) పడినట్లయింది. జూలై 7 : ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల నుంచి చింతపల్లి సేంద్రీయ (ఆర్గానిక్) వ్యవసా య పాలిటెక్నిక్ కళాశాలను మూసివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.. జూలై 9 : చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను వివిధ కారణాల రీత్యా మూసి వేస్తున్నట్లు వివిధ దినపత్రికలలో కథనాలు వెలువడ్డాయి. జూలై 10: పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు స్థానిక సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను పాత్రికేయులతో కలిసి సందర్శించి, కళాశాల మూసివేతకు గల కారణాలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామిని అడిగి తెలుసుకుని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అల్లూరి జిల్లా కలెక్టర్ సహా, వ్యవసాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులకు విషయాన్ని ఎక్స్ ద్వారా తెలియజేశారు. అదే క్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికా రులతో స్థానిక పరిస్థితులను వివరించి కళాశాలను యధా విధిగా కొనసాగించడమే కాకుండా అడ్మిషన్ల ప్రక్రియ కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జూలై 12 : పాలిటెక్నిక్ కళాశాలను మూసివేస్తున్నారని సమాచారం అందు కున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నవభరత్, అలాగే అఖిలపక్ష నాయకులు కళాశాలను సందర్శించి, మూసివేత విషయాలపై ఆరా తీశారు. జూలై 13 : చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల యధావిధిగా కొనసాగించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించారు. జూలై 14 : వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షుడు ,పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి, కళాశాల మూసివేతకు గల కారణాలను అడిగి తెలుసుకుని అనంతరం యధావిధిగా కొనసాగించాలని పార్టీ శ్రేణులతో కలిసి నిరసన గళం వినిపించారు. జూలై 15 : చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగిస్తున్నట్లు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్న తాధికారుల నుంచి, మాజీ మంత్రి పసుపులేటి బాల రాజుకు సమాచారం అందించారు. జూలై15 : చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్లు చూపిస్తూ దరఖాస్తులు చేసుకోవాలని ఉన్న తాధి కారుల నుంచి స్థానిక కళాశాల యాజమాన్యానికి అధి కారి కంగా సమాచారం అందడంతో పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవే శాలకు దరఖాస్తులు చేసు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు. దీంతో సేంద్రీయ పాలిటెక్నిక్ కళాశాల మూసి వేత పరిణామాలకు తెర పడింది.ఈ నేపథ్యంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్న అనంతరం చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసా గించేందుకు నిర్ణయం వెలు వడడంతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు తో పాటు, పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, కాంగ్రెస్, వైకాపా ల ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రీమల నవ భరత్, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు, ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణి



**డుంబ్రిగుడ, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తుంద్రంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రేమ బంధు ఫౌండేషన్, రమేష్ మాస్టారు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు బుధవారం పంపిణీ చేశారు . ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ బాలకృష్ణ,గ్రామస్తులు స్టీల్ కంచాలు వితరణగా అందించిన ప్రేమ బంధు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఈ రకమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న రమేష్ మాస్టారుకు శ్రీనివాస్ మాస్టారుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుంద్రుంగూడ గ్రామస్తులు, ఎస్ఎంసి చైర్మన్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో భారీ వర్షం

**: స్తంభించిన జనజీవనం**



**అరకులోయ, జూలై 16, మేజర్‌న్యూస్:** అరకులోయ పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది.సుమారు రెండు గంటలపాటు జోరుగా వాన కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.విధినిర్వహణ అనంతరం ఇళ్లకు చేరే సమయంలో వరుణ దేవుడు తమ ప్రతాపాన్ని చూపడంతో వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులు మార్గమధ్యంలో తడిసి ముద్దయి నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇక గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థులు పాఠశాలల్లోనే నిరీక్షించాల్సి వచ్చింది.ఊహించని విధంగా సాయంత్రం వేళల్లో భారీ వర్షం పడడంతో ఎక్కడ కదల్లేని దుస్థితి నెలకొంది.భారీ వర్షం కురిసే సమయంలో రహదారులు మబ్బులతో కమ్ముకొని ఉండడం పట్ల రహదారులు కనబడక వాహన చోదకులకు ప్రయాణం కష్టతరమైంది.ఈ కొండపోత వర్షానికి రహదారులపై నుంచి వరద నీరు ప్రవహించగా,లోతట్టు పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.ఈ భారీ వర్షం రైతులకు మేలు చేకూర్చిందని చెప్పవచ్చు.

# ఎయిర్ పోర్టు వస్తే పలాస రూపురేఖలు మారు

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూలై 16, మేజర్‌న్యూస్:** పలాస నియోజవర్గంలో కార్గో ఎయిర్ పోర్టు వస్తే పలాస రూపురేఖలు మారుతాయని, అలాగే పలాస ప్రాంతం అభివృద్ధి సాధించగలమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.టిడిపి కార్యాలయంలో బుధవారం కార్గో ఎయిర్ పోర్టు పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,మంత్రి అచ్చెన్నాయుడు ఆలోచన విధానం వల్లే నేడు బావనపాడు పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని,ఆదశలోనే పలాస లో ఎయిరోపోర్టు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.అంతే కాకుండా మీ పిల్లలకు ఉద్యోగాలు,మీ భూములకు విలువ పెరగడం జరుగుతుందన్నారు.ఎవరో నలుగురైదుగురు మూరు?లు మాట్లాడినంత మాత్రాన ఎయిర్ పోర్టు నిర్మాణం నిలిచిపోయే పరిస్థితి లేదన్నారు.భూములు కోల్పోయి వారికి నష్టపరిహారంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలుతో పాటు మరి ఏమి కావాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను మనం కోరుతూ ముందుకు వెళదామన్నారు.పలాసకు ఎయిర్ పోర్టు వస్తే మనకే మేలు జరుగుతుందని,ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు.తాను కూడా పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే నినాదంతోనే పనిచేస్తున్నానన్నారు.ఆర్డీఓ జె.వెంకటేష్, మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్టు కోసం 1200 ఎకరాలు సేకరిస్తున్నామని అందులో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా,మిగిలిన 1000 ఎకరాలు జిరాయితీ భూముల నుంచి సేకరిస్తున్నామన్నారు.వజ్రపుకొత్తూరు, మందస మండలాల పరిధిలో ఉన్న మెట్టూరు,అనకాపల్లి,చీపురపల్లి గ్రామాలలో ఎక్కువ శాతం భూమి తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎక్కడ కూడా గ్రామాలకు ఇబ్బందులు లేకుండా భూములను సేకరిస్తున్నామన్నారు. ఎయిర్ పోర్టుకు సంభందించి నిర్మాణానికి మూడు విడతలుగా భూపరీక్షలు చేయించాల్సి ఉందని ప్రస్తుతం 25 కిలోమీటర్లు మేర ఎటువంటి కొండలు,విద్యుత్ లైన్లు లేకుండా సర్వే చేస్తున్నామన్నారు.రైతులు నష్టపరిహారం కింద కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా,నష్టపరిహారం కోసం ప్రస్తుతం చర్చించడం లేదని ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం కోసం తరువాత చర్చిస్తామన్నారు.గ్రామాలలో ఇతర వ్యక్తులు వచ్చి ఎవరైన తప్పుడు ప్రచారాలు చేస్తే వాటిని నమ్మవద్దని అన్నారు.రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఎయిర్ పోర్టు నిర్మాణం వల్ల ఆయా ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల తహసిల్దార్ లు ఎం.శ్రీకాంత్, డి.సీతారామ మూర్తి,టి.కళ్యాణచక్రవర్తి, పలాస టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి,టిడిపి నాయకులు పీరికట్ల విఠల్ రావు,దువ్వాడ హేంబాబు చౌదరి,సూరాడ మోహనరావు,రట్టి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 28న బుద్దునితో నా ప్రయాణం నాటక ప్రదర్శన

**- బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, దళిత ఆదివాశి బహుజన సంఘాల జెపిసి నాయకులు ఆధ్వర్యంలో..**
**- గోడపత్రిక ఆవిష్కరించిన బహుజన నేతలు**



**శ్రీకాకుళం, జూలై 16, మేజర్‌న్యూస్:** ఈనెల 28న బుద్దిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణా శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి వారి సమర్పణలో బుద్దినితో నా ప్రయాణం ( అంబేద్కర్ బౌద్ద ధర్మపున:ర్జీవణ నేపథ్యం) అనే తెలుగు నాటక ప్రదర్శణ ఉంటుందని దళిత బహుజన నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన గోడపత్రికను జిల్లా కేంద్రం అంబేద్కర్ విజ్ఞాన్ మందిరంలో బుద్దిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా,దళిత ఆదివాశి బహుజన సంఘాల జెపిసి నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, తెక్కాండో శ్రీను, డాక్టర్ కంఠ వేణు, బోయిన మురళీకృష్ణ,యజ్జల గురుమూర్తిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న జిల్లా క్రేంరం శ్రీకాకుళంలో గల 80 అడుగుల రహదారిలో బృందావన్ ఫంక్షన్‌హాల్‌లో బుద్దినితో నా ప్రయాణం నాటిక ప్రదర్శణ జరుగుతుందని అంతా హాజరై విజయవంతం చేయాలని బహుజన నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌద్దమంటేనే సంస్కారవంతమైన సంఘ జీవన విధానమని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న బౌద్దమైన భారతదేశం నిర్మాణం కొరకు యువత కృషిచేయాలన్నారు. ఈ నాటక ప్రదర్శణను జిల్లాలో ఉన్న బహుజనులు కుటుంబ సమేతంగా హాజరై తిలకించాలని పిలుపునిచ్చారు. ప్రదానంగా చదువుకున్న యువత ఎక్కువ మంది ఈ నాటక ప్రదర్శణను వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఆదివాశి బహుజన సంఘాల జెపిసి నాయకులు పురుషోత్తంరాంబాబు,పెయ్యిల చంటి, సాంబారికి సూరినారాయణ,జోగినాయుడు,ముద్దాడ శేఖర్,బోయిన వికాసగౌతమ్, సిద్దార్థ, గోడె వెంకటనగేష్ , అబ్బాస్,కళ్యాణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలి




**అరకులోయ, జూలై 16, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం నాయకులు కిండంగి.రామారావు,గెమ్మెలి. చిన్నబాబు,కొర్రా.మగ్గన్న,కిల్లో. జగన్నాథం డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టుల భర్తీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని సుంకరమెట్ట,గన్నెల,మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10 ఆశ కార్యకర్తల పోస్టులు భర్తీ కావలసి ఉందని వారు చెప్పారు.ఈ పోస్టులను ఇంతవరకు భర్తీ చేయకపోవడం పట్ల గ్రామాల్లో ప్రాథమిక వైద్య సేవలు స్తంభించిపోయిందన్నారు. గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బైరెడు వలస,దుంబ్రిగుడ,తాంగుల బెడ్డ,దాబుగుడ,సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కె.బెడ్డగుడ,కిన్నంగుడ,దొడ గుడ,బోయిగుడ, మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గెమ్మెలివలస, బుద్ధియవలస గ్రామాల్లో ఆశ కార్యకర్తలుగా పనిచేసిన గిరిజన మహిళలు పదవీ విరమణ చేశారని,ఆనాటి నుంచి నేటి వరకు ఈ పోస్టుల భర్తీకి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామాల్లోని రోగులకు ఆశ కార్యకర్తలు అందుబాటులో లేకుండా పోయారని, దీంతో గిరిజన వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న కొన్ని ఆశ కార్యకర్తల పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల కాలంలో అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్లో కొంతమేర తప్పిదాలు దొర్లినట్టు తెలుస్తోందని,ఈ మేరకు ఆ తప్పిదాలను సవరించి ఖాళీగా ఉన్న అన్ని ఆశ కార్యకర్తల పోస్టులను భర్తీ చేసేందుకుగాను సరికొత్త నోటిఫికేషన్లను జారీ చేయాలని కిండంగి. రామారావు,గెమ్మెలి. చిన్నబాబు,కొర్రా.మగ్గన్న, కిల్లో. జగన్నాథం డిమాండ్ చేశారు.

# మధ్యవర్తిత్వం తోనే కేసులు రాజీ

## జూనియర్ సివిల్ జడ్జి మాధురి



**పలాస, జూలై 16, మేజర్‌న్యూస్:** మధ్యవర్తిత్వం తోనే త్వరగా కేసులు రాజీ చేసుకోవచ్చని పలాస జూనియర్ సివిల్ జడ్జ్ యు.మాధురి అన్నారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు బుధవారం మధ్యవర్తిత్వం - దేశం కోసం అనే అంశంపై పలాస మండల న్యాయ సంఘం మరియు జూనియర్ సివిల్ జడ్జి మాధురి అధ్యక్షతన న్యాయవాదులు,పోలీసులు,కోర్టు సిబ్బంది మరియు కక్షిదారులతో కలిసి పలాస జూనియర్ జడ్జి కోర్టు నుంచి ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ప్రజలకు మధ్యవర్తిత్వంపై కరపత్రాలు అందచేసారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాధురి మాట్లాడుతూ కోర్టులో అసంపూర్తిగా ఉన్న కేసులు మధ్యవర్తిత్వం నిర్వహించుకుని చర్చల ద్వారా ఆ సమస్యకు 90 రోజులలో పరిష్కరించుకొని ఉపశమనం పొందవచ్చని తెలిపారు.అంతే కాకుండా పలాస కోర్టులో న్యాయవాదుల్లో కొంతమంది జిల్లా కోర్టులో శిక్షణ పొందిన వారు ఉన్నారని మధ్యవర్తిత్వం నిర్వహించుకోవడం పై ఆసక్తి ఉన్న వారు శిక్షణ పొందిన న్యాయవాదుల ద్వారా త్వరగా కేసులు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు చేపడతారని తెలిపారు. అంతే కాకుండా దీనిని ఒక మాధ్యమంగా వినియోగించుకోవచ్చునని,కోర్టు ఆవరణలో కూడా మధ్యవర్తిత్వం కొరకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ పొందిన న్యాయవాదుల ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని జడ్జి యు మాధురి తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ గని,ఉపాధ్యక్షులు బి.కె.ఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు,తాండ్ర మురళి,ఏజీపీ పిండి వెంకట్రావు, ఎన్ విశ్వేశ్వరరావు, కోత రజిని కుమార్, జి ప్రభాకర్ రావు, ఎల్ చంద్రశేఖర రావు, కే దేవరాజు, బి రవికుమార్,చిట్టిబాబు, వి రవి,డి మోహన్ రావు, లోకేశ్వరరావు,శ్రీనివాస్ రావు, వలంటీర్ సునీల్ కుమార్, కోర్టు సూపరింటెండెంట్ కే కృష్ణ, కోర్టు కానిస్టేబుల్ మరియు కోర్టు సిబ్బంది,కక్షిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుకాణ పరిసరాలలో
# పారిశుధ్యం లోపిస్తే చర్యలు
### - జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్





**దుంబ్రిగుడ, జూలై 16, మేజర్‌న్యూస్:** దుకాణాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే అపరాధ రుసుంతోపాటు చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. మండల కేంద్రం దుంబ్రిగుడలో బుధవారం ఉదయం సందర్శించిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. దుకాణదారులకు చెంతకు చేరిన ఆయన డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం దుంబ్రిగుడ గ్రామంలో సందర్శించిన ఆయన ఇంటింటికెళ్లి పరిసరాలను శుభ్రం చేసుకుని చెత్త చెదారాలను గతంలో సరఫరా చేసిన చెత్త తొట్టెల్లో వేయాలన్నారు. డ్రైనేజీ, వీధి రోడ్డు నిర్మించాలని గిరిజనులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. పారిశుద్ధ్య నిర్వాహణ ప్రతిఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఒకసారి వాడేసిన ప్లాస్టిక్కు దూరంగా ఉంచాలని ఆయన కోరారు. సర్పంచి వెంటకరావు, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఉప సర్పంచి జగ్గనాయుడు, వీఓఆర్టీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గౌతమి, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గోమంగి సంత బయలు కల్వరిటు
## వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

**పెదబయలు, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలంలోని గోమంగి పంచాయతీ కేంద్రం కుమ్మరి వీధి, సరియాపల్లి సంత బయలు మధ్య ఉన్న ఆర్ ఎం బి రోడ్ కల్వర్ట్ వర్షాలు కారణంగా రోడ్డు రెండు ముక్కలుగా విరిగి శిథిలావస్థకు చేరుకుంది . దీని కారణంగా వాహనాలు రాకపోకలకు ప్రమాదకరంగా ఉంది, రాత్రి పూట వాహనాలు రాకపోకలు జరిగినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి, గ్రామస్తులు, పెదబయలు మండల జడ్పీటిసి కూడ బొంజు బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యక్ష పర్యవేక్షణ చేయించి ఆర్ఎంబి అధికారుల ద్వారా కల్వర్టు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరారు . గోమంగి నుండి ఎదబయలు పాడేరు పోవుటకు ఇది ప్రధాన రహదారి ఈ రహదారి గుండా గుల్లేలు పొయ్యిపల్లి లింగేటి పంచాయతీలకు చెందిన నిత్యం మండల కేంద్రానికి పోవాలంటే ఈ రహదారి గుండనే ప్రయాణిస్తుంటారని వారు వివరించారు. ఈ సంఘటన స్థలంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కొమ్మ బాలరాజు, పిసా కమిటీ అధ్యక్షులు కూడ రాధాకృష్ణ, , గ్రామస్తులు, కుంబిడి బొంజు బాబు, యువరాజు , కూడ ప్రసాద్, కొండబాబు, ఉన్నారు.

# అంగన్వాడి టీచర్ పోస్టు అవకతవకలపై రిలే నిరాహార దీక్ష




**అచ్చుతాపురంం, జూలై 16, మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో అంగన్వాడి పోస్ట్ కు ఎస్సీ రిజర్వేషన్ తో వెలువడింది దాన్ని నిమిత్తం ఆ గ్రామానికి చెందిన ఎస్సీ మహిళలు ముగ్గురు అప్లై చేశారు ముగ్గురిలోనూ మంత్రి సునీత అనే యువతకు ఆ కాలనీలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారంతా పేద మహిళ అని సపోర్టుగా నిల్చున్నారు వారే కాక అదే గ్రామంలో ఉన్న టిడిపి పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ కూటమి పార్టీలన్నీ కలిసి ఈమెనే ప్రతిపాదన చేసి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వద్దకు ఆమెను తీసుకొని వెళ్లి ఈమె పేద మహిళ ఈమెకు అంగన్వాడీ పోస్టు ఇస్తే ఆ కుటుంబం నికి మేలు చేసిన వారు అవుతారని ఆయనకు అప్పగించడం జరిగింది. వారు కూడా స్పందించి ఈమె పేరు ఎమ్మెల్యేకి చెప్పి ఉన్నారు దాంతో పేద మహిళలకు అంగన్వాడి పోస్ట్ వస్తుందని ఆశపడి ఉన్నారూ ఇంతలా అదే గ్రామానికి చెందిన రాపేటి విశ్వేశ్వరరావు కుమారుడు రాపేటి గౌతం అనే యువకుడు ,, (,, బీసీ గవర కమ్యూనిటీ,)ఎలమంచిలికి సంబంధించిన ఇరుగుల స్వర్ణ భారతి అనే యువతిని ప్రేమ వివాహం చేసుకొని ఉన్నాడని తన భార్య కూడా ఈ పోస్టుకు అర్హురాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోదరుడు సుందరపు సతీష్ కుమారుతో ఈ అంగన్వాడి పోస్ట్ కొరకు నాలుగు లక్షల రూపాయలు తీసుకొని మంత్రి సునీత అర్హురాలు అయినప్పటికీ రాపేటి స్వర్ణ భారతికి అంగన్వాడి పోస్ట్ జాయినింగ్ ఆర్డర్స్ సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదగా అందజేశారు

దాంతో రాపేటి స్వర్ణ భారతి భర్త రాపేటి గౌతం ఊరివారి అందరితో నాకేమీ ఊరికినే ఈ రిజర్వేషన్ పోస్ట్ ఇవ్వలేదు 4 లక్షల రూపాయలు ఇస్తేనే ఇచ్చారని ఊరివారి అందరితో చెప్పడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సీ కులస్తులంతా మండిపడి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు ఫిర్యాదు విన్నపం అందజేశారు దాంతో జిల్లా కలెక్టర్ పిడి మేడం కి ఈ కంప్లైంట్ ను అప్పగించారు వీడి మేడం వెరిఫికేషన్ చేయగా ఈమెకు నేటివిటీ క్యాస్ట్ ఎటువంటి సర్టిఫికెట్లు లేకుండా పోస్ట్ లో జాయిన్ అయిందని నిర్ధారణ అయింది దాంతో ఎలమంచిలి ఐసి డిఎస్ ఇందిరా కుమారికి గ్రామంలోకి వెళ్లి ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు ఇచ్చారు దాంతో15/7/2025 తేదీన గ్రామంలో ఎంక్వైరీ వేశారు దాంతో ఎటువంటి సర్టిఫికెట్స్ ఫోర్మ్యట్ చేయలేదని తేలింది దాంతో ఎస్సీ రిజర్వేషన్ ఎస్సీలు అని చెప్పు కొనే బీసీలు పాలు అయిందని ఆవేదనతో తిమ్మరాజుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షకు మంతిన సునీత కూర్చొని తనకు తగు న్యాయం చేయాలని కోరుచుంది.

# గంజాయి, మద్యం జోలికి పోవద్దు
### - సిఐ హిమగిరి



**దుంబ్రిగుడ, జూలై 16, మేజర్‌న్యూస్:** విద్యార్థులు గంజాయి,మద్యం తోపాటు మత్తు పదార్థాల జోలికి పోవద్దని స్థానిక అరకు సీఐ హిమగిరి సూచించారు. మండలంలోని కించుమండ ఆశ్రమ పాఠశాలలో బుధవారం గంజాయి, మత్తు పదార్థాల వల్ల జరిగే అనార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మద్యం, మత్తు పదార్థాలకు జోలికిపోయి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. కూలినాది చేసి కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల పేర్లను సమాజంలో నిలబెట్టే విధంగా విద్యార్థులు మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



**పాడేరు, జూలై 16, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్



గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, ఉప తాసిల్దార్లు సోమేశ్వరరావు, లక్ష్మణమూర్తి, మత్స్య రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మించి మోసం చేయడమే చంద్రబాబు అజెండా

**- మండలంలో యదేచ్ఛగా మంత్రి గ్రావెల్ మైనింగ్ దోపిడీ**

**- దోపిడీకి అండగా నిలిచే అధికారులను వదిలే ప్రసక్తి లేదు**

**: పేరాడ తిలక్**





**కోటబొమ్మాళి, జూలై 16, మేజర్‌న్యూస్:** ప్రజలను నమ్మించి మోసం చేయడమే చంద్రబాబు నాయుడు అజెండా అని వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ అన్నారు. కోటబొమ్మాళిలో మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్ రాజు అధ్యక్షతన "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" "రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ మోసాలు పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు.కోటబొమ్మాళి మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు గ్రావెల్ , మైనింగ్ దోపిడీ చేస్తున్నారని గత ప్రభుత్వంలో అందరికీ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఎలా తొలగిచాలో అనే ఆలోచన తప్పా, ప్రజల మంచి కోసం మంత్రి ఆలోచన చేయడం లేదని, సూపర్ సిక్స్ పథకాల కోసం ఎవరైనా అడిగితే బెదిరిస్తూ అక్రమంగా కేసులు పెడుతున్నారు అని ఆరోపించారు. కోటబొమ్మాళిలో ఉన్న చెరువు దర్జాగా కబ్జా చేస్తున్నారు.ఈ విషయం మంత్రికి కనిపించడం లేదా అని తిలక్ ప్రశ్నించారు. కోటబొమ్మాళి మండలంలో భూ కబ్జాలు, ల్యాండ్ మాఫియా ఎక్కువగా జరుగుతున్నాయని,రెవెన్యూ, పోలీస్ అధికారులు అన్యాయంగా ప్రవర్తిస్తు అధికార పార్టీ నాయకులు చేస్తున్న దోపిడీకి అండగా నిలుస్తున్నారు. అటువంటి అధికారులను వదిలే ప్రసక్తి లేదన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ పరచాలని కోరారు. మూలపేట పోర్టు ఏర్పాటుతో మన ప్రాంతంలో జగన్ తన అభివృద్ధి మార్క్ చూపించారని మీరు ఏం చేశారో చెప్పండని కింజరాపు కుటుంబాన్ని ప్రజలు నిలదీసేల ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ నెల 21 తేదీ లోగా గ్రామ కమిటీ నియామకాలు చేయాలి. గ్రామ స్థాయిలో ఇన్ చార్జ్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో బాబు షూరిటీ...మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకట్రావు, యంపీపీ ఉమామల్లయ్య, జిల్లా పార్టీ కార్యదర్శిలు పొన్నాన మోహన్, బొడ్డు వెంకటరమణ, శివారెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీల అద్యక్షులు వినోద్, ఎమ్పీటీసిలు, సర్పంచ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లఖందిడ్డిలో రైతులకు ఎరువులు పంపిణీ



**కోటబొమ్మాళి, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలం లఖందిడ్డి గ్రామంలో రైతులకు టెక్కలి ఏడీఏ జగన్మోహన్‌రావు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ఎరువులను పంపిణీ చేశారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. టెక్కలి నియోజకవర్గంలో రైతులకు కావాల్సి ఎరువులు అన్ని రైతు సేవా కేంద్రాల్లో సిద్దంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, ఏడీవో బి. ఆరుణ, గ్రామ పెద్దలు కర్రి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## రేపు మండలంలో పలు గ్రామాలకు

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**కోటబొమ్మాళి, జూలై 16, మేజర్‌న్యూస్:** స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కోటబొమ్మాళి, కొత్తపేట, జర్జంగి, కస్తూరిపాడు, దుప్పలపాడు, శ్రీజగన్నాథపురం, సరియాబొడ్డపాడు, యలమంచిలి, లఖందిడ్డి, గంగరాం గ్రామాలకు, అలాగే నిమ్మాడ సబ్ స్టేషన్‌పరిదిలో గల గట్లపాడు, వాంద్రాడ, సుబ్బారావుపేట పెద్ద బమ్మిడి, చిన్నబమ్మిడి, నిమ్మాడ, ఎత్తురాళ్ళపాడు, హరిశ్చంద్రపురం, తులసిపేట, బాపన్నపేట, పంతులుపేట, మహాదేవపురం, నిమ్మాడ జంక్షన్ మరియు పరిసర ప్రాంతాలకు ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఈఈ నరసింహోకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# గంగవరం పోర్టు-హైవే లింక్ రోడ్‌కు ఊపిరి పోసిన టీడీపీ నేతలు





**విశాఖపట్నం, జూలై 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో ఓ కీలక మలుపు తిరిగింది. విశాఖ ఎంపీ శ్రీ ఎం. శ్రీభరత్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బుధవారం నాడు న్యూఢిల్లీలోని ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ను కలిసి, గంగవరం పోర్ట్ – ఎన్ఎచ్ఎ–16 తుంగ్లాం మార్గం రహదారి ప్రాజెక్టుకు తక్షణ ఆమోదం కోరారు. ఈ ప్రాజెక్టు కోసం సమగ్రంగా డీపీఆర్ సిద్ధమై ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ విధ్వంసకర పాలన వల్ల ఈ ప్రాజెక్టు ప్రతిపాదన ఫైళ్లకే పరిమితమై, కార్యరూపం దాల్చకపోవడం పట్ల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం వల్ల పోర్ట్‌కు అనుసంధాన మార్గం అందక, ట్రాఫిక్ సమస్యలు పెరిగి, నగర అభివృద్ధికి ఆటంకమవుతోందని వివరించారు. గంగవరం పోర్టు ద్వారా ట్రక్కుల రాకపోకలు రోజుకు 2,500 నుంచి 6,000 వరకు పెరగనున్న నేపథ్యంలో, ప్రస్తుతం గాజువాక 4 లేన్ మార్గం పూర్తిగా ఓవర్‌లోడ్ అయిందని వారు తెలిపారు. పారిశ్రామిక భూములు, రైల్వే భూముల మీదుగా కొత్తగా ప్రతిపాదిత అలైన్‌మెంట్ వెళ్ళడం వల్ల భూస్వాధీనం సంబంధిత సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, ఈ మార్గం దీర్ఘకాలికంగా వ్యవహరించదగ్గ పరిష్కారమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేతలు మరో కీలక విషయాన్ని కూడా ఎన్‌హెచ్‌ఏఐ దృష్టికి తీసుకెళ్లారు. విశాఖపట్నం నగరం పోర్ట్ – భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మధ్య గ్రేడ్ సెపరేటెడ్ ఫ్లైఓవర్లతో కూడిన రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల నగర ట్రాఫిక్‌కు ఉపశమనం లభించి, విశాఖపట్నం లాజిస్టిక్, ఏవియేషన్ హబ్‌గా ఎదగడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ – "విశాఖ అభివృద్ధికి అడ్డుగానే నిలిచిన కీలక అంతరాయాలను తొలగించేందుకు తక్షణ చర్యలు అవసరమని" హితవు పలికారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు వెళ్లే మార్గం దేశంలోని ఇతర గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో పోటీ పడే స్థాయిలో ఉండాలి" అని అన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ – "మౌలిక సదుపాయాల నిర్ణయాలు రాజకీయాల వల్ల ఆలస్యం కాకూడదు. టీడీపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై చొరవగా ముందుకు వెళ్లుతూ, వాటి అమలుకోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నాం" అని చెప్పారు. ఈ ప్రతిపాదనలపై ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ – "గత జాప్యాలను గుర్తించి, గంగవరం – ఎన్‌హెచ్ 16 రహదారి, భోగాపురం రహదారి రెండింటినీ అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటామని, త్వరితగతిన ఆమోద, ప్రణాళికలు పూర్తవుతాయని" హామీ ఇచ్చారు.

# కోస్టల్ టూరిజంపై అతిథి ఉపన్యాసం




**విశాఖపట్నం, జూలై 16, మేజర్‌న్యూస్:** డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీ స్ ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈరోజు ది .16.07.2025 న కోస్టల్ టూరిజం పై అతిథి ఉపన్యాసాన్ని పీటర్ డక్కర్ స్మార్ట్ సెమినార్ హాల్లో నిర్వహించారు ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ కెప్టెన్ యోగేష్ చంద్రలాల్ షా హాజరై ఆంధ్రప్రదేశ్లో 13 పెద్ద నదులు ఉన్నాయని ఈ నదులను సముద్రానికి అనుసంధానం చేస్తూ రవాణా వ్యవస్థను టూరిజాన్ని అభివృద్ధి చేసుకుంటే గ్రామాలు రోడ్లు రవాణా మౌలిక సదుపాయాలు అవకాశాలు మెరుగుపడతాయని తెలియజేశారు తరువాత హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జాలాది రవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య రిసోర్స్ పర్సన్ కెప్టెన్ యోగేష్ చంద్రలాల్ షా ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ సుదీర్ పాల్ డా. రంజిత్ మరియు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విషజ్వరాలపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన స్పీకర్



**నర్సీపట్నం, జూలై 16, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం పరిధిలోని గుమ్మడిగొండ, చమ్మచింత, మాధవనగరం. డి ఎర్రవరం నాతవరం రామాలయం. వద్ద జ్వరాలపై ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించారు. తదితర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గ్రామ ప్రజలు విష జ్వరాల ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తక్షణమే స్పందించారు. గ్రామాల్లో నెలకొన్న అనారోగ్య సమస్యలపై సమాచారం అందిన వెంటనే స్పీకర్ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని నాతవరం మండలంలో పలు గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధాలు పంపిణీ చేయాలని, గ్రామస్థులు మరింతగా అవగాహన కలిగి ఉండేందుకు జాగ్రత్తలపై సూచన లు సలహాలు ఇచ్చి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం నాతవరం గ్రామంలోని రామాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయగా, అలాగే గుమ్మడిగొండ, చమ్మచింత, మాధవనగరం వంటి గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ మెడికల్ క్యాంపులకు డీఎంహెచ్ఓ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్వో డా. వీరజ్యోతి, డిపిఎమ్ఓ డా. ప్రశాంతి, ఎంఆర్ఓ వేణుగోపాల్, డీఐఓ డా. చంద్రశేఖర్, డా. ఎస్తేరు రాణి వంటి వైద్యాధికారులు హాజరై మెడికల్ టీమ్‌లను సమన్వయం చేశారు. జ్వరం లక్షణాలు ఉన్న గ్రామస్తులను పరీక్షించి తగిన మందులు అందించారు. అలాగే విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సవివరంగా సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తీసుకున్న తక్షణ చర్యలు ప్రశంసనీయం అని కొనియాడారు. అలాగే వైద్య అధికారులకు, సిబ్బందికి కూడా గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైవాడ ఆయకట్టు రైతులతో సమావేశం



**దేవరాపల్లి, జులై 16, మేజర్‌న్యూస్:** రైవాడ ఆయకట్టు రైతుల సమావేశం గురువారం రైవాడ అతిథి గృహ ఆవరణలో జరుగుతుందని జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు తెలిపారు. ఖరీఫ్ కి రైవాడ నీటిని ఏ రోజు విడుదల చెయ్యాలనే దానిపై నీటి సంఘాల అధ్యక్షులతో చర్చిస్తామన్నారు. అందరి ఏకాభిప్రాయంతో ఆయకుట్టకి నీటి విడుదల తేదీని నిర్ణయిస్తామన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో డీఈఈ సత్యంనాయుడుతో పాటు నీటిసంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

## రెండు పశువుల పాకల దగ్ధం పాడి గేది మృతి

### మరొక గేదికి తీవ్ర గాయాలు



**రావికమతం, జూలై 16, మేజర్‌న్యూస్:** మండలంలో గర్ణికం గ్రామంలో బుధవారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో రెండు పశు వులు పాకలు దగ్ధం కాగా దీనిలో ఉన్న ఒక పాడి గేది మృతి చెందగా మరొక గేది కి తీవ్ర గాయాలయి కొన ఊపిరితో ఉంది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కొర్ని బూస బాబు కు చెందిన పశువుల పాకలు, గడ్డివాము దగ్ధమయ్యాయి. పశువుల పాకలో ఉన్న పాడి గేదలు కళ్ళముందే మంటల్లో చిక్కుకొని ఆహాకారాలు చేస్తున్నప్పటికీ వాటిని కాపాడేందుకు మంటల తీవ్రత వలన యజమాని సాహసం చేయలేకపోయారు. కూత వేటు దూరంలో ఉన్న అగ్ని మాపక కేంద్రానికి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించగా కేంద్రం ఫోను పనిచేయలేదు. దీంతో గ్రామానికి చెందిన పెంటకోట శేషు అగ్నిమాపక కేంద్రానికి వెళ్ళగా కేవలం ఇరువురు సిబ్బంది ఉన్నారు.. తనకున్న అనుభవంతో శేషు స్వయంగా వాహనం సంఘటన స్థలానికి చేర్చారు. దీంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే పాకలు మొత్తం పూర్తిగా కాలిపోయాయి దీనిలో ఉన్న గేదలు కు కూడా తీవ్ర గాయాలయ్యాయి.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సీపీఐ




**గాజువాక, జులై 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం సామాన్య , పేద.మధ్య తరగతి వర్గాలపై అధిక భారం పడే స్మార్ట్ మీటర్ల బిగింపు ను వ్యతిరేకించాలని సీపీఐ పార్టీ కర పత్రాల ద్వారా ప్రచారాన్ని ప్రారంభించింది. బుధవారం సీపీఐ నాయకులు , కార్యకర్తలు కొత్త గాజువాక పెట్రోల్ బంక్ , కూరగాయల మార్కెట్ , బి.సి.రోడ్ లో ప్రచారాన్ని కొన సాగించింది . ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై అదనపు భారం పడే అవకాశం ఉందని అన్నారు. ప్రజ లంతా స్మార్ట్ మీటర్ల ను వ్యతిరే కించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యురాలు కె. వనజాక్షి , నాయకులు జి. ఆనంద్ ,కె.అచ్యుత రావు , పి. దుర్గా రావు , పల్లేటీ పోలయ్య , ఈశ్వర్ రావు , పిల్లా పద్మ పాల్గొన్నారు.

## వ్యవసాయ సీజన్ దృష్ట్యా పనిముట్లను రాయితీపై సరఫరా చేయాలి



**చింతపల్లి, జూలై 16, మేజర్ న్యూస్:** వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేయక పోవడంతో గత్యంతరం లేని గిరి రైతులు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించి అధిక మొత్తంలో నగదు వెచ్చించి టిల్లర్ లను కొనుగోలు చేస్తున్నారు. మన్య ప్రాంతంలో ప్రతి ఏటా గిరి రైతులకు ప్రభుత్వం రాయితీ లపై వ్యవసాయ పనిముట్లు అందిస్తామని ఆశ కల్పించడం తప్ప ఇచ్చేది లేదని పలువురు గిరి రైతులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇస్తామని చెప్పి మోసం చేశారు తప్ప ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ కూటమి ప్రభుత్వంలో అయినా ఇస్తారని ఎన్నో ఆశలతో ఎదురుచూశామని, పలువురు రైతులు అంటున్నారు. ఈ మధ్యకాలంలో పాడేరు ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ ప్రకటనలు కూడా చేశారని, ఇప్పుడు కూడా ఆశలు నిరాశలయ్యే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. వ్యవసాయ అదనులో ఇవ్వకపోతే ఎప్పుడు ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం సూచనలు ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో ప్రైవేట్ దుకాణాల నుంచి అధిక మొత్తంలో అప్పులు చేసి డబ్బులు చెల్లించి కొనుగోలు చేయవలసి వస్తుందని, గత ఏడాది కన్నా ఈ ఏడాది వ్యవసాయ పనిముట్లయిన టిల్లర్లను ఎక్కువ మంది గిరి రైతులు కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వము, ఐటిడిఏ తక్షణమే స్పందించి గిరి రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందించాలని కోరారు.

## బెంగళూరులో ఫ్లిప్‌కార్ట్ 'ఫుడ్ ఫెస్ట్ 2.0'

**విశాఖపట్నం, జూలై 16, మేజర్‌న్యూస్:** భారతదేశంలో స్వదేశీ ఈ–కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ బెంగళూరులో జూలై 8, 9వ తేదీలలో 'ఫుడ్ ఫెస్ట్ 2.0' నిర్వహించింది. ఇది రెండో ఎడిషన్. జూలై 5 నుంచి జూలై 10వ తేదీ వరకు క్యూరేటెడ్ సేల్ ద్వారా ఈ ఫెస్ట్ ఆన్‌లైన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ కన్స్యూమబుల్స్ (బ్యూటీ, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్) సీనియర్ డైరెక్టర్ నిశాంత్ దలాల్ మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్ట్ ద్వారా గౌర్మెట్ ఫుడ్ డిస్కవరీ, స్టోరీ టెల్లింగ్, కమ్యూనిటీ నేతృత్వంలోని వాణిజ్యం కొత్త యుగాన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రతి భారతీయుడికి ఇష్టమైన గమ్యస్థానంగా ఫ్లిప్‌కార్ట్‌ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ ఉత్సవం క్రియేటర్లు, చెఫ్‌లు, సెలబ్రిటీలు, బ్రాండ్‌లు, కస్టమర్ల రుచి, సాంకేతికత భాగస్వామ్య వేడుకలో ఒకచోట చేర్చిందన్నారు. సాంకేతికత, వినోదం, జీవనశైలిని మిళితం చేయడం ద్వారా ఈ–కామర్స్‌ను తిరిగి ఊహించుకుంటూనే ఉన్నందున, మా భాగస్వాముల కోసం కస్టమర్ అనుసంధానిత , కేటగిరీ ఆవిష్కరణ స్థిరమైన వృద్ధిని పెంపొందించే ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా హప్పిలో వ్యవస్థాపకుడు, సీఈఓ వికాస్ నహర్ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్ట్ 2025 కోసం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం ఆనందంగా ఉందన్నారు. ఆన్‌లైన్, ఆన్–గ్రౌండ్ రెండింటిలోనూ ఫుడ్–ఫార్వర్డ్ వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అవ్వడం ద్వారా మా ఉత్పత్తులపై అపారమైన ప్రేమను చూశామన్నారు. ఈ సందర్భంగా జైడస్ వెల్నెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లలిత్ అహుజా మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ ఫెస్ట్ 2025 మా ఉత్పత్తి కథను ఆకర్షణీయంగా, విద్యాపరంగా ఉండే ఫార్మాట్‌లో జీవం పోయడానికి అత్యంత సముచితమైన వేదికను అందించిందన్నారు. ప్యానెల్ చర్చలు, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అవ్వగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెఫ్‌లు, అగ్రశ్రేణి క్రియేటర్లు, ఐకానిక్ బ్రాండ్‌లు, ఆహార ప్రియులు పాల్గొన్నారు.

## ఏడిఎంహెచ్ ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### ఐటిడిఏ ఇన్చార్జి పిఓ జె.సి డాక్టర్ ఎం. జె .అభిషేక్ గౌడ

**పాడేరు, జులై 16, మేజర్‌న్యూస్:** ఐటీడీఏ భవనం లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జ్వరాల పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సీజనల్ జ్వరాలు, మలేరియా జ్వరాలపై ఫిర్యాదులు స్వీకరించి తగిన వైద్య సహాయం అందిస్తారని పేర్కొన్నారు. గ్రామాలలో జ్వర బాధితులు ఉంటే 08935 251737 లేదా 63039 21374 ఫోన్ చేసి సమాచారం అందిస్తే వైద్య సేవలు అందిస్తారని చెప్పారు.